




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి : 3 సంచిక : 96 పేజీలు : 8

శుక్రవారం, జూన్ 23, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# ఆ బాధ ఎప్పుడూ ఉంటది



- ఆనాటి ఉద్విగ్న క్షణాలను గుర్తుచేసుకున్న సీఎం
- తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సభలో కేసీఆర్
- ఉద్యమ సమయంలోని ఉద్విగ్న క్షణాలను నెమరేసుకున్న సీఎం
- అమరుల త్యాగాలు తన గుండెల్లో ఎప్పుడూ ఉంటాయన్న కేసీఆర్

2లో

# ఆదిలోనే హంసపాదు

- ప్రతిపక్షాల ఐక్యత సమావేశానికి ముందు ముసలం
- కాంగ్రెస్ పార్టీకి అల్టిమేటం విధించిన ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్
- తమ డిమాండ్‌కు అంగీకరించకపోతే భేటీకి హాజరుకామని హెచ్చరిక

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** మోదీని ఎదుర్కొనేందుకు ఏర్పాటు చేస్తున్న ప్రతిపక్షాల ఐక్యత సమావేశానికి ఆదిలోనే హంసపాదు తగిలింది. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ ఆధ్వర్యంలో బిహార్ రాజధాని పాట్నాలో శుక్రవారం ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశానికి దేశంలో ఉన్న దాదాపు 15 పార్టీలు హాజరు కానున్నాయి. అయితే ఈ సమావేశానికి ఒక్కరోజు ముందు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ , ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కీలక ప్రకటన చేశారు. తమ డిమాండ్‌కు కాంగ్రెస్ అంగీకరించకపోతే విపక్షాల ఐక్యత సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తామని తేల్చి చెప్పారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అయోమయంలో పడిపోయింది.



2లో

## కాంగ్రెస్‌లో చేరికకు రెడీ అయిన షర్మిల?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** మొన్న రాహుల్ గాంధీ జన్మదినం జరిగింది. కర్ణాటకలో సాధించిన విజయం నేపథ్యంలో ఇక్కడి కాంగ్రెస్ నాయకులు హడావిడి చేశారు. దేశస్థాయిలోనూ గతంలో ఎన్నడు లేని విధంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరిగాయి. అయితే ఈ వ్యవహారంలో చాలా ఇంట్రెస్ట్ గా అనిపించిన ఒక ట్వీట్ ఉంది. అది వైయస్ షర్మిల చేసింది. రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ తన ఆనందాన్ని వ్యక్తపరిచింది. వాస్తవానికి రాహుల్ గాంధీకి గతంలో ఎన్నడూ కూడా షర్మిల పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదు. పైగా తన తండ్రి మరణించిన సందర్భంలో తన కుటుంబం పై కాంగ్రెస్ పార్టీ వేదింపులకు పాల్పడిందని అప్పట్లో షర్మిల ఆరోపించారు.

మిగితా 2వ పేజీ లో...



## ఏపీలో నాలుగు క్రికెట్ అకాడెమీలు

### - కీలక నిర్ణయం తీసుకున్న ఏపి సీఎం జగన్

**అమరావతి (ప్రశ్న న్యూస్):**
రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందని, కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్నంలలో క్రికెట్ అకాడమీల ఏర్పాటు దిశగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో నిర్వహించనున్న క్రీడా సంబరాలపై తన క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందని, అంటూ సిఎస్కే సేవలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పోటీల నిర్వహణపై వివరాలను సీఎం జగన్‌కు అందించారు.

మిగితా 2వ పేజీ లో...

## మల్లారెడ్డి మెడికల్ కాలేజీ పై...

# కేసు నమోదు

- మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో భారీగా నగదు సీజ్
- రాష్ట్రంలోని పలు మెడికల్ కాలేజీల్లో ఈడీ సోదాలు
- పలు కీలక డాక్యుమెంట్లు, హార్డ్‌డిస్కులు స్వాధీనం




మిగితా 2వ పేజీ లో...

### చంద్రబాబు మాటలపై కేసీఆర్‌కు

# రేవంత్ రెడ్డి కౌంటర్

### - ఆ విషయం ఒప్పుకుంటారా అని సూటి ప్రశ్న

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):**
తెలంగాణలో భూముల ధరలు పెరిగాయని ముఖ్యమంత్రి కేసీఆర్ చంద్రబాబు వ్యాఖ్యలను ఉటంకిండంపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కౌంటర్ వేశారు. రాజకీయ అవసరాల కోసం కేసీఆర్ ఏదైనా మాట్లాడతారని విమర్శించారు. అసలు తెలంగాణలో భూముల ధరలు పెరగడానికి, కేసీఆర్ ప్రభుత్వానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. భూముల ధరలు పెరిగితే భూ నిర్వాసితులకు ఆ పెరిగిన ధర కట్టి పరిహారంగా ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. తెలంగాణను, ముఖ్యంగా హైదరాబాద్ ను అభివృద్ధి చేసింది తానేనని కూడా చంద్రబాబు అన్నారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మరి ఆ విషయాన్ని కూడా కేసీఆర్ ఒప్పుకుంటారా? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ పటాన్ చెరులో మాట్లాడుతూ.. తెలంగాణలో ఎకరం భూమి అమ్మి ఏపీలో 50 నుంచి 100 ఎకరాలు భూమి కొంటున్నారని అన్నారు. ఇటీవల చంద్రబాబు నాయుడ అన్న ఆ మాటలను ఇప్పుడు కేసీఆర్ ఉటంకించారు. ఏపీలో సీఎం జగన్ వల్ల సంపద నాశనం అయిపోయిందని, భూముల రేట్లు పడిపోయాయని ఇటీవల చంద్రబాబు ఓ రోడ్ షోలో అన్నారు.



గతంలో ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో పదుల సంఖ్యలో ఎకరాలు కొనేవాళ్లని, జగన్ వచ్చాక పరిస్థితి తారుమారైందని విమర్శించారు. తాజాగా చంద్రబాబు మాటలను పటాన్ చెరు పర్యటనలో భాగంగా కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుందనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. పటిష్ఠ నాయకుడు, నాయకత్వం ఉంటే అన్నీ సాధ్యమవుతాయని కేసీఆర్ అన్నారు.

### ఆ గొడవలు రేపింది

# వైసీపీనే



### - ఒక్క అవకాశానికి మొత్తం నాశనం చేశారు

మిగితా 2వ పేజీ లో...

# టైటానిక్ సబ్ మెరైన్ కథ దుఖాంతం

### సముద్ర గర్భంలో 4,000 అడుగుల లోతున

**హైదరాబాద్ / వాషింగ్టన్ (ప్రశ్న న్యూస్):**
టైటానిక్ మినీ జలాంతర్గామి కథ దుఖాంతమైంది. మహా సముద్రంలో గల్లంతయిన ఈ సబ్ మెరైన్ శిథిలాలను అమెరికన్ కోస్ట్ గార్డ్ గుర్తించారు. టైటానిక్ టూరిస్ట్ సబ్ మెర్సిబుల్ కోసం వారు సాగించిన అన్వేషణకు బాధాకరమైన ముగింపు పడింది. అందులో ఉన్న వారు ఏమయ్యారనేది ఇంకా తెలియరావట్లేదు. వారందరూ మరణించి ఉండొచ్చని అనుమానిస్తోన్నారు. దీన్ని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. న్యూఫౌండ్‌ల్యాండ్ అండ్ లాబ్రడార్ తీరం సమీపంలో నార్త్ అట్లాంటిక్- లాబ్రడార్ సముద్రంలో మునిగిపోయిన టైటానిక్ నౌక శకలాలను తిలకించడానికి ప్రవేశపెట్టిన మినీ జలాంతర్గామి అది. టైటానిక్ టూరిస్ట్ సబ్ మెర్సిబుల్ రూపంలో దీన్ని నడిపించే ప్రయత్నాలకు తెర తీసిన విషయం తెలిసిందే. మొత్తం నలుగురు ఈ సబ్ మెరైన్‌లో టైటానిక్ శకలాలను



తిలకించడానికి బయలుదేరి వెళ్లారు. స్టాక్టన్ రష్ వ్యవస్థాపకుడు, బ్రిటన్‌కు చెందిన బిలియనీర్ హమీష్ హ్యార్డింగ్, ప్రఖ్యాత ఫ్రెంచ్ డైవర్ పాల్-హెన్రీ నర్గెయోలెట్, పాకిస్తాన్‌కు చెందిన వ్యాపారవేత్త షెహజాదా దావూద్, అతని 19 సంవత్సరాల కుమారుడు సులేమాన్ దావూద్ ఇందులో ప్రయాణించారు. మొట్టమొదటి టైటానిక్ టూరిస్టులుగా ఈ ఆదివారం సముద్రగర్భానికి బయలుదేరి వెళ్లారు.



# వైసీపీకి జగన్ శాశ్వత అధ్యక్షుడు కాదు

### - కేంద్ర ఎన్నికల సంఘం

**అమరావతి (ప్రశ్న న్యూస్):**
తమ పార్టీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శాశ్వత అధ్యక్షుడు కాదని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ తమకు తెలియజేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణకు రాసిన లేఖలో ఈ విషయాన్ని ఎన్నికల సంఘం తెలిపింది. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి శాశ్వత అధ్యక్షుడిగా జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు, పార్టీ పేరును సవరిస్తున్నట్లు పత్రికల్లో వచ్చిందని.. అయితే, పార్టీ వైపు నుంచి ఎటువంటి ప్రకటన లేనందున దానిపై స్పష్టత ఇవ్వాలంటూ ఎంపీ రఘురామ కృష్ణరాజు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈసీఐకి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం.. వైసీపీ ఇచ్చిన సమాచారాన్ని పేర్కొంటూ ఎంపీ రఘురామకు లేఖను పంపించింది. అలాగే తమ పార్టీ పేరును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లేదా వైఎస్సార్‌సీపీగా మార్చే ప్రతిపాదన, ఆలోచన తమకు లేదని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ వివరించిందని కూడా ఆ లేఖలో ఈసీఐ పేర్కొంది.

# ఆ బాధ ఎప్పుడూ ఉంటది

**1వ పేజీ తరువాయి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):**

తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అమరుల స్మారక చిహ్నమైన అమరజ్యోతిని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన తెలంగాణ అవతరణ దశాబ్ది ముగింపు వేడుకల్లో పాల్గొన్న సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలోని ఉద్విగ్న క్షణాలను నెమరువేసుకున్నారు. రాష్ట్ర ఉద్యమ చరిత్ర చాలా పెద్దదని కేసీఆర్ తెలిపారు. 1966లో ఖమ్మం జిల్లాలోని ఇల్లందులో మొదలైన తెలంగాణ ఉద్యమం ఆ తర్వాత క్రమంగా యూనివర్సిటీలకు చేరిందని చెప్పుకొచ్చారు. ఉమ్మడి పాలకుల హయాంలో తెలంగాణ అనుభవించని బాధ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి నుంచి నేటి వరకు ఈ ప్రయాణంలో విద్యార్థులు ఎంతో గొప్పగా పనిచేశారని గుర్తు చేశారు కేసీఆర్. మలివిడత ఉద్యమం సమయంలో పిడికెడు మందితో మొదలై ఐదారు వేల గంటలు మేధోమధనం జరిపినట్లు వివరించారు. అనేక మందిని సంప్రదించి సరైన వ్యూహంతో ఉద్యమానికి బయలుదేరినట్లు కేసీఆర్ వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తి మరువలేనిదని ఆయన ఆజన్మ తెలంగాణ వాది అంటూ కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ విషయంలో జయశంకర్ ఏనాడు వెనకడుగు వేయలేదని వివరించారు. ఎన్నో సభలు, మరెన్నో నిరసనలు చేసినా ప్రభుత్వంలో ఎలాంటి మార్పు కనిపించలేదని చెప్పుకొచ్చారు. ఎన్నో సార్లు ఎన్నో పదవులను రాజీనామాలు చేశామని చెప్పుకొచ్చారు. ఇక లాభం లేదని కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో ఏదో ఒక్కటి జరగాలన్న కృతనిశ్చయంతో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించినట్లు తెలిపారు. ఆనాడు తనను పరీక్షించిన నిమ్స్ డాక్టర్లు ఎంతో బెదిరించారని, కోమాలోకి వెళ్తే బతకవు అంటూ హెచ్చరించిన సందర్భాన్ని పంచుకున్నారు. అయినా కూడా బెదరకుండా దీక్ష కొనసాగించినట్లు గుర్తుచేశారు కేసీఆర్.

అయితే.. తాను ఉద్యమానికి వెళ్లేటప్పుడు విద్యార్థులను ఉద్యమంలోకి రాకుండా ఉండాలనుకున్నామని తెలిపారు. విద్యార్థులు ఎమోషనల్‌గా ఉంటారని వాళ్లు ఉద్యమంలోకి వస్తే ఉద్రేకంతో వ్యవహరిస్తారని ఆ నిర్ణయం తీసుకున్నామన్నారు. మరోవైపు ఉద్యోగులను కూడా ఉద్యమంలోకి తీసుకురాకుండదని కేవలం ప్రజల్లోకి వెళ్లాలనుకున్నామని తెలిపారు. ఒక్క రక్తపు చుక్క కూడా చిందకుండా ఉద్యమం జరగాలని కోరుకున్నామని కానీ అనుకోకుండా విషాదకర సంఘటనలు ఎన్నో జరిగాయని గుర్తు చేశారు. తమ ప్రాణాత్యాగాలతో అయిన కేంద్ర ప్రభుత్వంలో కదలిక రావాలని దాంతోనైనా తెలంగాణ వస్తుందన్న ఆరాటంతో ఎంతో మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని కేసీఆర్ వివరించారు.

తెలంగాణ కోసం అనేక మంది ప్రాణత్యాగం చేశారని వారి త్యాగాలకు వెలకట్టలేమని కేసీఆర్ తెలిపారు. అయితే అందులో తనకు తెలిసినంతవరకు సుమారు 700 మంది అమరుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున సాయం చేశామని చెప్పారు. ప్రతీ కుటుంబానికి పది లక్షల చొప్పున ఆర్థిక సాయం, ఇళ్లు లేని వారికి ఇళ్లు ఇచ్చినట్టు కేసీఆర్ చెప్పుకొచ్చారు. అయితే ఇంకా చాలా మందికి సాయం చేసుకుందామని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడు తమను ఢిల్లీ నుంచి గల్లీ వరకు తెలంగాణ వస్తే ఏం చేస్తారని లక్షమంది అడిగిన యక్ష ప్రశ్నలకు సమాధానం అభివృద్ధి ద్వారా చూపించామని చెప్పుకొచ్చారు. అయితే ఈ క్రమంలో తనకు మాత్రం ఎంతో మంది పిల్లలు తమ ప్రాణాలను అర్పించుకున్న బాధ గుండెల్లో ఉంటుందని తన ఉద్విగ్న క్షణాలను తెలంగాణ ప్రజలతో పంచుకున్నారు.


# మల్లారెడ్డి మెడికల్ కాలేజీ పై కేసు నమోదు

**మొదటి పేజీ తరువాయి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలోని పలు మెడికల్ కాలేజీల్లో ఈడీ సోదాలు జరిపిన సంగతి తెలిసిందే. అయితే.. ఈ సోదాల్లో మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన మల్లారెడ్డి మెడికల్ కళాశాలలో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. కోటి 40 లక్షలు నగదు స్వాధీనం చేసుకోగా.. బ్యాంక్ అకౌంట్లలో ఉన్న 2 కోట్ల 89 లక్షల నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. అయితే.. రాష్ట్రవ్యాప్తంగా 12 వైద్య కళాశాలలు, సంబంధిత వ్యక్తుల కార్యాలయాల్లో ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మొత్తంగా 16 చోట్ల సోదాలు చేశారు. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్‌తో పాటు జిల్లాల్లో మెడికల్ కళాశాలల్లో ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు కాలేజీల్లో పీజీ మెడికల్ సీట్లను బ్లాక్ చేసినందుకు ఈడీ అధికారుల తనిఖీలు చేసినట్టు తెలుస్తోంది. అయితే.. వరంగల్ పీజీ మెడికల్ సీట్స్ స్కామ్‌పై కేసు నమోదు చేసినట్టు అధికారులు వెల్లడించారు. సోదాల్లో పెద్ద ఎత్తున నగదు, పత్రాలు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పుకొచ్చారు. మనీలాండరింగ్ కింద కేసు నమోదు చేశినట్టు చెప్పుకొచ్చారు. ఇద్దరు మంత్రులకు చెందిన మమత, మల్లారెడ్డి కాలేజీల్లో సోదాలు జరిపినట్టు పేర్కొన్నారు. పలు కీలక డాక్యుమెంట్లు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్ డిస్కులు స్వాధీనం చేసుకున్నారు.

# ఆ గొడవలు రేపింది వైసీపీనే



**అమరావతి (ప్రశ్న న్యూస్):**

రంజీవి, రామ్ చరణ్ సహా చిత్ర పరిశ్రమలోని అందరు హీరోల అభిమానులకు నమస్కారాలు అంటూ పవన్ కల్యాణ్ మాట్లాడారు. చిత్ర పరిశ్రమలోని ప్రతి హీరో తాను కష్టపడి, ప్రేక్షకులకు ఆనందాన్ని కలిగిస్తారని అన్నారు. అందుకే వారి పేర్లు చెప్పి ఉత్సాహ పరిచారని అన్నారు. చిత్ర పరిశ్రమపై ఆధారపడి ఎన్నో వేలాది మంది బతుకుతున్నారని అన్నారు. రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పుడు మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు.

కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టడానికి అభిప్రాయ సేకరణ ఎందుకు చేశారని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. పెట్టాలనుంటే నేరుగా ఆ పేరు పెడితే ఎలాంటి గొడవలు జరిగి ఉండేవి కావని అన్నారు. ఈ గొడవల కారణంగా అమాయకులైన 250 మంది ప్రజలను జైల్లో పెట్టారని అన్నారు. వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు రకరకాల నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఓపీఎస్, జీపీఎస్ అంటూ తప్పించుకొనే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మేం అధికారంలోకి వస్తే సీపీఎస్ రద్దు కోసం శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2019లో ఆలోచించి ఓటు వేసి ఉంటే కనీసం లక్ష ఉద్యోగాలైనా భర్తీ చేసే వాళ్లమని చెప్పారు. పోరాటం చేసే వారికే ఓటు వేసి గెలిపించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పక్షాన ప్రజలు నిలబడాలని ప్రజలను కోరారు. "కోనసీమ నుంచి చమురు సహజవాయువులు ఇక్కడి నుంచి తరలించుకుపోతున్నారు. కానీ తగిన ఉపాధి కల్పించడంలేదు.. సీఎస్సార్ నిధులు కేటాయించడంలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ ఎందుకు కల్పించడంలేదు. నేను మీ తరపున పోరాటం చేస్తాను. జనసేనను బలమైన సత్తాగా మీరు బలపరిస్తే బలంగా వినిపిస్తాం. విద్య, వైద్యం సంపూర్ణంగా అందరికీ అందేలా జనసేన తరపున నేను కృషిచేస్తాను. జనసేన అధికారంలోకి వస్తే ఒక్కో కుటుంబానికి రూ.10లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తాం.

అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాను. అంబేద్కర్ పేరు ఉన్న విదేశీ విద్యను ఎందుకు తొలగించావు? అంబేద్కర్ గారికంటే గొప్పవాడివా జగన్మోహన్ రెడ్డి? దళితులకు మేనమామ లాంటి పదాలు నమ్మకండి. గాంధీ దళితులను హరిజనులు అంటే దళితులపట్ల జాలి చూపించవద్దు అని అన్నారు. కేవలం దళితుల రక్షణకు చట్టాలు చేయాలని కోరారు. రాజ్యాంగ బద్ధమైన రక్షణ కల్పించు 23 దళిత పథకాలు ఎందుకు తీసేశారు? అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నాను" అని పవన్ కల్యాణ్ మాట్లాడారు.

# ఏపీలో నాలుగు క్రికెట్ ఆకాడెమీలు

**అమరావతి (ప్రశ్న న్యూస్):**

రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందని, కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్నంలలో క్రికెట్ అకాడమీల ఏర్పాటు దిశగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో నిర్వహించనున్న క్రీడా సంబరాలపై తన క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందని, అంటూ సిఎస్కే సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పోటీల నిర్వహణపై వివరాలను సీఎం జగన్‌కు అందించారు.

ఈ క్రమంలో ఈ ఆటలను అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి ఈ క్రీడా సంబరాలు ఉపయోగపడాలని పేర్కొన్నారు. "చక్కటి స్ఫూర్తిని నింపేలా ఆటల పోటీలు సాగాలి. పోటీలకు వచ్చే క్రీడాకారులకు మంచి భోజనం సహా ఇతర సదుపాయాలు అందేలా చూడాలి. పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్రీడాకారులు అంతా ఈ పోటీల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్రంలో క్రికెట్ సహా ఇతర క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలో మరో అత్యాధునిక క్రికెట్ స్టేడియం దిశగా అడగులు వేయాలి. ఇది సాకారం అయ్యాక ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న వైయస్సార్ స్టేడియంను క్రీడలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దేదిశగా ముందడుగులు వేయాలి. ఈ ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి అని అన్నారు.

గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని గత సమీక్షలో సిఎస్ జవహర్ రెడ్డి తెలిపారు. ఇందుకు గాను గ్రామ, మండల స్థాయిల్లో అనువైన క్రీడా ప్రాంగణాలు, మైదానాలను గుర్తించి వాటిని వివిధ క్రీడల నిర్వహణకు వీలుగా అన్ని విధాలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అంతేగాక ఈ క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు వీలుగా గ్రామ స్థాయి నుండి యువత పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యే విధంగా ప్రోత్సాహించాలని సూచించారు. గ్రామ స్థాయిలో యువజన సంఘాలను భాగస్వాములను చేసే విధంగా అదికారులు ప్రత్యేక చొరవ చూపించాలని సూచించారు. అవసరం అయితే జిల్లా స్దాయిలో ఉన్న అదికారులు గ్రామాల్లో పర్యటించి క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను వివరించి అవగాహనా కార్యక్రమాలను రూపొందించాలని పిలుపునిచ్చారు.

# కేజ్రీవాల్ డిమాండ్ ఏంటి

**మొదటి పేజీ తరువాయి**

ఢిల్లీ ప్రభుత్వ అధికారులపై తీసుకువచ్చిన ఈ ఆర్డినెన్స్‌ను రాజ్యసభలో ఓడించాలని విజ్ఞప్తి చేసింది. కేజ్రీవాల్ విజ్ఞప్తితో ఆయా పార్టీలు ఆర్డినెన్స్ విషయంలో మద్దతు ప్రకటించాయి. అయితే ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ తటస్థంగా ఉండాలని నిర్ణయించింది. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ నుంచి అధికారం లాక్కున్న నేపథ్యంలో హస్తం పార్టీ కేజ్రీవాల్‌కు మద్దతు ప్రకటించే విషయంలో తర్జన భర్జన పడుతోంది. ఇప్పుడు ఇదే కేజ్రీవాల్ ఆగ్రహానికి కారణమైంది. దీంతో చివరి వరకు వేచి చూసిన కేజ్రీవాల్ తాజాగా అల్టిమేటం జారీ చేశారు.



**ఏంటీ ఆర్డినెన్స్**

ఇటీవల ఢిల్లీలో పాలనాధికారాల విషయంలో ఆ రాష్ట్రంలో ప్రజలతో ఎన్నికైన ప్రభుత్వానికే అధికారాలు ఉంటాయని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అయితే ఈ సుప్రీం కోర్టు ఆదేశాలను విస్మరిస్తూ కేంద్రం ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. సీఎం, లెఫ్టినెంట్ గవర్నర్, ప్రధాన కార్యదర్శిలతో కూడిన ఓ కమిటీని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం ఢిల్లీలోని ప్రభుత్వ అధికారుల పోస్టింగ్‌లు, బదిలీలు, వారిపై పెత్తనం చెలాయించే అధికారం ఈ కమిటీకు ఉంటుందని పేర్కొంది. అయితే ఈ కమిటీ నిర్ణయాల్లో ఏదైనా సమస్య తలెత్తితే అంతిమ అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కే ఉంటుందని ఆర్డినెన్స్‌లో స్పష్టం చేసింది. ఈ ఆర్డినెన్స్‌పై తీవ్ర స్థాయిలో మండిపడిన ఆమ్ ఆద్మీ పార్టీ.. దాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీయేతర పార్టీల అధినేతలు అందరినీ కలిసింది.

**బీఎస్పీ దూరం**

మరోవైపు బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి కూడా శుక్రవారం నిర్వహించే ప్రతిపక్షాల ఐక్యత సమావేశానికి దూరంగా ఉంటున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలపై ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ప్రతిపక్షాలు చేతులు కలపడం కాదు మనసులు కలపాలని ఆమె ట్వీట్ చేశారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుదల, పేదరికం, నిరుద్యోగం, వెనుకబాటుతనం, నిరక్షరాస్యత, విద్వేషాలు, మతపరమైన హింస పెరిగిపోతున్న నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి పాలించడం లేదని దేశంలో ఉన్న బహుజనుల పరిస్థితిని చూస్తే అర్థమవుతోందని ఆక్షేపించారు. ఈ భేటీకి ముందే దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలపై ప్రజలకు ఉన్న విశ్వాసాలను కూడగట్టుకుని ఏం చేయాలన్ని లక్ష్యాన్ని నిర్దేశించుకున్న తర్వాత ఈ సమావేశం నిర్వహిస్తే బాగుండేదని మాయావతి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా దేశంలో అత్యధిక లోక్‌సభ స్థానాలున్న ఉత్తర్‌ప్రదేశ్ నుంచి నేతలకు సరైన ప్రాధాన్యం కల్పించలేదని ఆమె అసహనం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌లో చేరికకు రెడీ అయిన షర్మిల.?

**మొదటి పేజీ తరువాయి**

అప్పటినుంచి ఇప్పటిదాకా రాహుల్ గాంధీ సంబంధించి ఆమె ఎప్పుడూ కూడా ఒక్క మాట మాట్లాడలేదు. కానీ తాజాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెప్పడం విశేషం. అయితే షర్మిల లో అనూహ్య మార్పునకు కారణం.. ఆమె తన వైయస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోతుండడం వల్లే అనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే ఇటీవల షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరుతారా? మీ పార్టీలో విలీనం చేస్తామంటున్నారు కదా? అని విలేకరులు ప్రశ్నిస్తే.. " ఎట్టి పరిస్థితుల్లోనూ షర్మిల పార్టీ కాంగ్రెస్ లో విలీనం అయ్యే అవకాశం లేదు. ఆమె ఆంధ్ర ప్రాంతానికి చెందిన మహిళ కాబట్టి అక్కడ రాజకీయాలు చేసుకోవాలి. ఆమె ఏపీ కాంగ్రెస్ చీఫ్ అయితే కచ్చితంగా మేము ఆమెకు మద్దతు పలుకుతాం.. షర్మిల పార్టీ కాంగ్రెస్లో విలీనం అయితే తమకు ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుందని"అని రేవంత్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అయితే ఆయన మాటలు ఒక రకంగా ఉంటే, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులు వేరే విధంగా ఉన్నాయి.



**శివ కుమార్ ను కలిసింది**

కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతోనే షర్మిల ఒక్కసారిగా అలర్ట్ అయింది. వెంటనే కర్ణాటక వెళ్లి ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శివకుమార్ ను కలిసింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినందుకు శుభాకాంక్షలు తెలిపింది. వాస్తవంగా ఈ భేటీలో వారిద్దరు మాత్రమే చాలా సేపు మాట్లాడుకున్నారు. తర్వాత పలుమార్లు శివకుమార్ ను కలిసింది. పలు విషయాల్లో ఆయనకు ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయాలు మొత్తం శివకుమార్ చూసుకుంటున్నారని తెలిసింది. ఎక్కడ ఎవర్ని బరిలో నిలపాలి? ఎవరికి సీట్లు ఇవ్వాలి? కులాల సమీకరణ ఎలా? అనే అంశాల ఆధారంగా కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

**వేణుగోపాల్ దృష్టికి**

షర్మిల పార్టీని కూడా తెలంగాణ కాంగ్రెస్ లో విలీనం చేసే ప్రతిపాదనను శివకుమార్ కేసీ వేణుగోపాల్ వద్ద ఉంచినట్టు ప్రచారం జరుగుతుంది. అయితే రాహుల్ గాంధీ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆయన వచ్చాకే ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు షర్మిల కూడా నియోజకవర్గం లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఇటీవల ఆమె నిర్వహించిన పాదయాత్రలో ఇదే విషయాన్ని వెల్లడించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో క్యాంపు కార్యాలయం కూడా నిర్మించుకున్నారు. అయితే ఇక్కడ క్షేత్రస్థాయిలో పార్టీకి బలం లేకపోయినప్పటికీ ఆమె పాలేరు నుంచి పోటీ చేస్తానని స్పష్టం చేస్తున్నారు.

**రేవంత్ రెడ్డి ఏమంటారో**

ఈ పరిణామాలపై రేవంత్ రెడ్డి ఇంతవరకు స్పందించలేదు. షర్మిల రాక తమకు నష్టం చేకూర్చుతుందని ఆయన భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం క్షేత్రస్థాయిలో బలం ఉంది. ఎన్నికల్లో ఒంటరిగా భారత రాష్ట్ర సమితిని ఢీ కొనే సత్తా ఉంది. ఇలాంటప్పుడు షర్మిల పార్టీ విలీనం ఎందుకనే ప్రశ్న ఆయన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల పార్టీకి నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండాలని, బలమైన నేత వల్లే అది జరుగుతుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి ఆలోచన గనుక ఉండి ఉంటే వెంటనే షర్మిలను ఏపీ కాంగ్రెస్ చీఫ్ చేయాలని ఆయన కోరుతున్నారు. మరి దీనిపై అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## మణిపూర్ సంక్షోభం...

# ప్రధానికి పట్టలేదు

## : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: మణిపూర్ సంక్షోభంపై జూన్ 24న అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బుధవారం ప్రకటించిన నేపథ్యంలో ఈ సమస్యపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. మణిపూర్ సంక్షోభంపై చర్చించడం ప్రధాని మోడీకి ముఖ్యం కాదు కాబట్టే ఆయన లేకుండా అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారంటూ రాహుల్ గాంధీ విమర్శించారు. మణిపూర్ గత 50 రోజులుగా తగలబడుతోంది. అయినప్పటికీ ప్రధాని మోడీ మౌనంగా ఉన్నారు. మోడీ దేశంలో లేనప్పుడే అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహి స్తున్నారు. ప్రధానికి ది ముఖ్యమైన సమస్య కాదని దీన్నిబట్టి స్పష్టంగా అర్థమవుతోంది అంటూ రాహుల్ గురువారం ట్వీట్ చేశారు. కాగా.. మణిపూర్‌పై హోం మంత్రి నిర్వహి స్తున్నఅ ఖిల పక్ష సమావేశంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ అంతకుముందు స్పందించారు. మణిపూర్ ప్రజలనుద్దేశించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ప్రసంగించిన తర్వాత ఈ సమావేశం ఏర్పాటు చేశారని, ఇది చాలా ఆలస్యంగా జరుగుతున్న చాలా చిన్న ప్రయత్నమంటూ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. 50 రోజుల విధ్యంసం, మారణకాండ తర్వాత మణిపూర్‌లో హోం మంత్రి అమిత్ అఖిల పక్ష సమావేశానికి పిలుపు ఇవ్వడం చాలా చిన్న ప్రయత్నం, చాలా ఆలస్యంగా తీసుకున్న నిర్ణయం అంటూ ఆయన విమర్శించారు. మణిపూర్ ప్రజలనుద్దేశించి సోనియా గాంధీ ప్రసంగించిన తర్వాతే కేంద్ర ప్రభుత్వం మేల్కొందంటూ ఆయన దుయ్యబట్టారు. ఇటువంటి తీవ్రమై సమస్యను చర్చించేందుకు



ఏర్పాటు చేస్తున్న సమావేశానికి ప్రధాని నరేంద్ర మోడీ గైర్హాజరు కావడం తన వైఫల్యాలను ఎదుర్కోవడంలో ఆయన విరికితనాన్ని, సంసిద్ధతారాహిత్యాన్ని బయటపెడు తోందని వేణుగోపాల్ ఆరోపించారు. చర్చల కోసం అనేక ప్రతినిధి బృందాలు కోరినప్పటికీ ప్రధాని మోడీకి తీరిక దొరకలేదని ఆయన వ్యాఖ్యానించారు.

# హెచ్-1బీ వీసా రెన్యువల్ మరింత సరళం!

న్యూయార్క్: అమెరికాలో హెచ్-1బీ వీసా మీద పనిచేస్తున్న భారతీయులకు బైడెన్ సర్కార్ ఓ శుభవార్త చెప్పింది. నైపుణ్యం ఉన్న కార్మికులకు అమెరికాలోనే తమ వీసాను రెన్యూవల్ చేసుకునే అవకాశం కల్పించనున్నది. అమెరికా ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర్ణయం అనేక మంది భారతీయులకు లాభం చేకూర్చనున్నది. వీసా రెన్యువల్ కోసం విదేశాలకు వెళ్లకుండా.. అమెరికాలోనే వీసాలను రెన్యువల్ చేసే అంశంపై అమెరికా సర్కార్ త్వరలో అధికారిక నిర్ణయాన్ని ప్రకటించనున్నది. భారతీయులతో పాటు ఇతర దేశాలకు చెందిన స్కిల్డ్ వర్కర్లకు ఈ వెసలుబాటు ఉపయోగపడనున్నది. పైలెట్ ప్రోగ్రామ్‌గా ఈ ప్రక్రియను స్టార్ట్ చేస్తున్నారు. మునుముందు దీన్ని విస్తరించే అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. అమెరికాలో హెచ్-1బీ వీసా ఉన్న భారతీయులే ఎక్కువ. గత ఏడాది అమెరికాకు వచ్చిన వారిలో 73 శాతం ఆ వీసా ఉన్నవారే ఉన్నారు. అయితే పైలెట్ ప్రోగ్రామ్ కోసం ఎటువంటి తరహా వీసాలకు అవకాశం ఇస్తారని అడిగిన ప్రశ్నకు మాత్రం అమెరికా హోంశాఖ సరైన రీతిలో స్పందించలేదు. ప్రతి ఏడాది అమెరికా సుమారు 65 వేల హెచ్-1బీ వీసాలను ఇస్తుంది.

## బస్తి దవాఖాన లో వైద్య సేవలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### - ఆరోగ్య వంతమైన సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి

శంషాబాద్( ప్రశ్న న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం వైద్య సేవలతో ప్రజల ఆరోగ్యం ఎంతో మెరుగు పరుస్తున్నారనీ వైద్య సేవలను అందిస్తూ ఆరోగ్యమైన మైన రాష్ట్రంగా ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందంజ లో ఉందని దాతలు ప్రభుత్వ సేవలను కొనియాడారు. శంషాబాద్



పురపాలక పరిది లో 14 వార్డు లో దాత బస్తి దవాఖాన లో ఆయుస్మాన్ భారత్ అర్బన్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ నూతన ఆసుపత్రికి బెడ్ తదితర సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రం లో ప్రజల మెరుగైన వైద్య సేవల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తి దవాఖాన లు అదే విధంగా కంటి వెలుగు కార్యక్రమాలు చేపట్టి లక్షలాది మంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల పక్షాన నిలిచింది అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని వైద్య సేవలు అందిస్తూ ప్రజాదరణ పొందే విధంగా మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నియమితులైన మ్యాడమ్ బాలకృష్ణను గురువారం నాడు కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, పీసీసీ ప్రతినిధి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్, రమేష్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల గోపాల్ రెడ్డి, చిన్నశంకరంపేట ఎంపీపీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ లు గోండ స్వామి, శివకుమార్, ప్రసాద్ గౌడ్, బందెల సాయిలు, శ్రీనివాస్గౌడ్, యాదగిరి, నవీన్, అక్బర్, నాగిరెడ్డి, అశోక్, మొండి పద్మా రావు, డాకి స్వామి, ఏళ్ళం, చందర్, చింతం సత్యం, రాజిరెడ్డి, అల్లాడి వెంకటేష్, హన్మంతు రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగేందర్, తేజా, భూపతి, సంపత్, నరేందర్, రాజ కుమార్, ఎన్ ఎస్ వి ఐ నాయకులు సురేశ్, జయంత్, యశ్వంత్, మళ్ళ నరేందర్, జితేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొని మ్యాడమ్ బాలకృష్ణ ని ఘనంగా సన్మానించారు.

## వరిగుంతం బీటీ రోడ్డు పనులను పరిశీలించిన జడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్.



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్):

గత ఎన్నో రోజుల నుండి వరిగుంతం రోడ్డు. నడవడానికి వాహనంపై వెళ్లడానికి.. తీవ్ర ఇబ్బందులు కావడంతో వరిగుంతం. సబ్స్టేషన్ వరకు.. రోడ్డు కావడంతో.. వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతూ వస్తున్నారు.. రోడ్డు మరమ్మత్తుల కోసం గౌరవ ఎమ్మెల్యే మదన్ రెడ్డి..మహిళా కమిషన్ చైర్మన్ సునీత లక్ష్మారెడ్డి ల సహకారంతో.. ఎట్టకేలకు.. నిధులు మంజూరై రోడ్డు పనులు ప్రారంభం కావడంతో.. గురువారం నాడు స్థానిక జడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్.. పనులను పరిశీలించారు.. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని. నాణ్యత లోపం లేకుండా చూడాలని ఏఈ ఇర్ఫాన్ కోరారు.. వర్షాకాలం ఆరంభం అవుతున్న నేపథ్యంలో.. ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈ రోడ్డు వల్ల.. చాలా సమస్యలు తొలగిపోతాయని. కాంట్రాక్టర్కు అధికారులకు గ్రామ ప్రజల తరఫున మా తరఫున సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలోబోనాల పండుగ వైభవాల కోలాహలం - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





శంషాబాద్ (ప్రశ్న న్యూస్)

తెలంగాణ రాష్ట్రం లో బోనాల పండుగ వైభవాలు ఎంతో ఘనంగా కోలాహలంగా జరగనున్నాయని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. హైదారాబాద్ లోని అషాడ మాసం లో జరిగే బోనాల ఉత్సవ కార్యక్రమాలను బోనాలకు సంబంధించిన పూజా కార్యక్రమాలను గురువారం గోలకొండ కోటలో కుమార్ ల బోనాలు ఎంతో వైనవంగ జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై బొనమె త్తి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత సంతరించుకుందని ఆయన అన్నారు. బోనాల ఉత్సవాలు నిర్వహించడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రోత్సహిస్తుందని అన్నారు. పూర్వపు రోజులు గుర్తుకు వచ్చేలా సాంప్రదాయ బద్ధంగా మన పండుగలను వైబవంగ జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ కొనముల భారతమ్మ, కొనముల శ్రీనివాస్, సరికొండ వెంకటేష్, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేటర్ మాలతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాల రాష్ట్ర స్థాయి ఫలితాల్లో లో అత్యుత్తమ ప్రతిభ మంజుల చౌ హన్ నువిద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి

### - విద్యార్థినిని ఘనంగా సన్మానించిన టి ఎస్ ఎస్ ఓ నాయకులు లక్ష్మి నివాస్.



శంషాబాద్ (ప్రశ్న న్యూస్)

ప్రభుత్వ కళాశాలలో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించడం ఎంతో గర్వకారణమని టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు లక్ష్మీనివాస్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఎర్ర అంజయ్య సమక్షంలో 2023 ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో సిఇసి గ్రూపులో 973 మార్కులు సాధించిన మంజుల చౌహాన్ ను శాలువ కప్పి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనివాస్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో అత్యధిక మార్పులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలవడం గర్వకారణం అని టి.ఎస్ ఎస్ ఓ రాష్ట్ర నాయకులు లక్ష్మీనివాస్ అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదని పెద్ద పెద్ద కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు లోని విద్యార్థులు కూడా చదివి ఎదుగుతారని నిరూపించినటువంటి మంజుల చౌహన్ ను ఉదాహరణగా తీసుకొని ఇక్కడ ఉన్నటువంటి విద్యార్థులు భవిష్యత్తులో అనేక ర్యాంకులు సాధించి ఈ ప్రభుత్వ కళాశాల కు. తల్లి దండ్రుల ఆశలకు ఆశయాలకు ప్రతీ రూపంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్. టి ఎస్ ఎస్ ఓ అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ వివిధ కళాశాల అధ్యక్షులు మరియు కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అమోఘం

### - బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు





కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సహకారం ఎంతో అమోఘమని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు, నిజాంపేట్ 31వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ దాసి నాగరాజు అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం దాసి నాగరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి 31వ డివిజన్లో ఇంటింటికి బిజెపి కార్యక్రమం ద్వారా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి చేస్తున్న కృషిని, సహకారంను, వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు నాగరాజు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల కోసం నిరంతరం అలుపెరుగనిపోరాటం చేస్తున్న బిజెపికి రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ మద్దతు తెలిపి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో బుధవారం రాష్ట్రంలో ఒక్క రోజే బిజెపి నాయకులు 37 లక్షల కుటుంబాలను ప్రత్యక్షంగా కలిసి ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సుపరిపాలన గురించి వివరించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్టానికి చేసిన అభివృద్ధి, వెచ్చించిన నిధులు సవివరంగా ప్రజలకు తెలియజేయడం జరిగిందని, ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛ్ భారత్ మిషన్, గరీబ్ కళ్యాణ్ యోజన, ఫసల్ భీమా యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన మొదలగు వాటి గురించి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ 31 డివిజన్ లోని 153, 154, 156 బూత్ పరిధిలో సుమారు 200 ఇళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకులు ఉషారాణి, సీత రమ్య, రామారావు, దీలావతి తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ అశోక్ మృతి చేవెళ్లలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్న సి ఐ ఎస్సైలు

**శంషాబాద్ (ప్రశ్న న్యూస్):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్జీ ఐ పోలీస్ స్టేషన్ లో గత మూడేళ్లగా విధులు నిర్వహిస్తున్న అశోక్ వర్ధన్ ఇటీ వల అనారోగ్యానికి గురికాగా ఆసుపత్రిలో గత కొన్ని



రోజులుగా చికిత్స పొందుతున్నాడు. బుధవారం ఆయన ఆసుపత్రి లో కన్నుమూశారు. తన స్వస్థలమైన చేవెల్లలో గురువారం జరిగిన అంత్య క్రియల్లో శంషాబాద్ అర్జీఏ సీఐ శ్రీనివాస్ ఎస్సై సుమన్ పాల్గొని నివాళులర్పించి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అధికారులతో మాట్లాడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది బందువులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు వృత్తిలో నైపుణ్యత సాధించి ఆర్థిక అభివృద్ధి సాధించాలి

### - ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

రామాయంపేట పట్టణంలో న్యాక్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ శిబిరంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వం అందజేసిన కుట్టు మిషన్ లను గురువారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మూడు నెలలు శిక్షణ పొందిన 27 మంది మహిళ లబ్ధిదారులకు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మెదక్



ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ శిక్షణ సంస్థ న్యాక్ ఆధ్వర్యంలో రామాయంపేట లో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నట్టు పేర్కొన్నారు. శిక్షణలో ప్రావీణ్యం సాధించిన వారికి న్యాక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. కుట్టు మిషన్ ఉపాధితో కుటుంబాలకు ఆధారం కలుగుతుందన్నారు. స్వయం ఉపాధి మహిళలకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు గా రుణ సదుపాయాన్నిఅందజేస్తుందన్నారుభవన నిర్మాణ రంగ కార్మికులకు న్యాక్ ఆధ్వర్యంలో వివిధ వృత్తులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి న్యాక్ సర్టిఫికెట్ తో పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, వైస్ చైర్ పర్సన్. పుట్టి విజయలక్ష్మి, ఎంపీపీ బిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు గాజవాడ నాగరాజు, దేమేయాదగిరి, చిలుక గంగాధర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఐరని పృథ్వీరాజ్ గౌడ్, ఎస్.కె హైమద్, పాతూరి ప్రభావతి కిరణ్, చంద్రపు కొండల్ రెడ్డి చింతల రాములు, న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మ వారి ఊరేగింపు అలరించిన పోతురాజుల విన్యాసాలు





శంషాబాద్ (ప్రశ్న న్యూస్)

అంగ రంగ వైభవ%శీ%గా బోనాల జాతర పోతురాజుల విన్యాసాలు అట్టహాసంగా జరిగాయి. గోల్కొండ కోటలో ఆషాడ మాసం సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర మొదటి సర్కారీ నజర్ బోనం బంజారి దర్వాజా నుండి పోతురాజుల నృత్యాలు తెలంగాణ కళాకారుల నాట్యాలు డప్పు కొమ్ము బాజా భజస్త్రీల ఊరేగింపు బయలు దేరారు. ఈరోజు ఉదయం 5 గంటలకు అన్ని కుల సంఘాల వారు నిర్వహించిన గోల్కొండ కోటలోని అమ్మవారి పూజా కార్యక్రమంలో పలువురు బస్తి వాసులు కాలనీ పెద్దలు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోబంజారా దర్వాజా వాసులు బి బాబు రావు ఎం రవీందర్ గారు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదములను పొందారు.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జ్యోషి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - భాజపా రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్



శంషాబాద్ (ప్రశ్న న్యూస్)

పురపాలక పరిధి లో జరిగే కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జ్యోసి చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాజపా రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ అన్నారు. శంషాబాద్ పురపాలక పరిధి లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వేణుగోపాల్ మాట్లాడుతూ రేపు అనగా శుక్రవారం ఉదయం 9 గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గ నర్కూడ గ్రామ బిజెపి జెండా వద్ద భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా వారికీ నివాళు లు అర్పించడం జరుగుతుందని అదే విధంగాశంషాబాద్ పట్టణంలో 10 గంటలకు జరుగు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ చెట్లు నాటే కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరవుతున్నందున కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి శంషాబాద్ పర్యటనలో బిజెపి మిత్రులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సంపాదకీయం

## కృత్రిమ మేధ ఎవరి మాట వింటుంది?

కృత్రిమ మేధ/ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రయోజనాలు, ప్రమాదాల గురించి ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. కొందరు దీనిని సాంకేతిక సమస్యగా చూస్తుంటే, మరి కొందరు సామాజిక సంక్షోభంగా చూస్తున్నారు. 'పనిముట్లను తయారు చేసే జీవి మనిషి' అన్నాడు బెంజమిన్ ఫ్రాంక్లిన్. తన శారీరక, మేధో శ్రమల్ని తగ్గించుకోవడానికి, సౌఖ్యాలను ఆస్వాదించడానికీ మనిషి నిరంతరం కొత్త యంత్రాలను, పరికరాలను కనిపెడుతూనే ఉంటాడు. యంత్రాలనేవి ప్రమాదాలతో పాటే వస్తాయి. ప్రయోజనాలతో పోలిస్తే నష్టాలు తక్కువేనన్న నమ్మకంతోనే మానవజాతి యంత్ర పరిశోధనలను కొనసాగిస్తూ ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ప్రయోజనాలకన్నా ప్రమాదాలే ఎక్కువగా ఉండే యంత్రాలను కూడా తయారు చేస్తారు! పది శాతం లాభం కోసం పెట్టుబడిదారుడు ఉరికంభం ఎక్కడానికి కూడా సిద్ధపడతాడు అంటాడు కార్ల్ మార్క్స్. ఆ క్రమంలో పెట్టుబడిదారుడు తానే అదుపు చేయలేని అనేక భూతాల్ని కూడా సృష్టిస్తాడు. నేటి సమాజం తీరుతెన్నులు కూడా ఇలాంటి ప్రమాదకర ఆవిష్కరణలకు ఒక డిమాండును సృష్టిస్తున్నాయి. సంఘీభావ లక్షణాలు కొన్నేళ్ళుగా మన సమాజంలో అంతరించిపోతున్నాయి. ఈ దశను వివరించడానికి పోస్ట్ మోడర్నిజం, పోస్ట్ సోషలిజం, పోస్ట్ మార్క్సిజం, పోస్ట్ కమ్యూనిజం తదితర సంయుక్త పదాలను కొందరు వాడుతున్నారు. కానీ అవేవీ సరైన వ్యక్తీకరణలు కావు. మనం ఆధునికతను, సామ్యవాదాన్ని ఇంకా పూర్తిగా ఆస్వాదించనేలేదు. అలాంటప్పుడు 'అనంతర' అనే మాటలకు అర్థం లేదు. వర్తమాన సమాజాన్ని ద్రవాధునిక దశ అని జిగ్మోంటె బౌమన్ ఓ కొత్త పేరు పెట్టారు. దీనిని పెట్టుబడిదారీ వృద్ధదశ అనేవారూ ఉన్నారు. ఈ దశలో మనుషులు ముఖ్యంగా శ్రామికులు మరుక్షణం ఏం జరుగుతుందో తెలియని స్థితిలో బతుకుతుంటారు. ఈ రెండు పదాలను కలిపి ఇప్పుడు అంటున్నారు. మనం తెలుగులో 'అస్థిర శ్రామికులు' అనుకోవచ్చు. నిజానికి దీనిని పెట్టుబడిదారి భ్రష్టదశ అనడం ఇంకా సరైనది. పెట్టుబడిదారి భ్రష్ట దశలో మృత సంస్కృతి పెచ్చరిల్లుతుంది. ఆర్థిక రంగంలో విపరీతమైన సంపద యావ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముసుగులో రాజకీయ రంగంలో రాజదండంతోసహా రాచరికాన్ని మించిన అధికార కేంద్రీకరణ, సామాజిక రంగంలో కులమత విద్వేషాలు పెరిగిపోతాయి. ఈ భ్రష్టదశలో లోపల బయట కూడా మనుషుల్లోని మనిషితనం అంతరించిపోతుంది. మనిషితనాన్ని కోల్పోయిన మనుషులు అనేక వికృత చేష్టలు చేస్తారు. ఇప్పటివరకు రక్తపోటు, డయాబెటిక్, నిద్రలేమి తదితరాలను 'జీవన శైలి వ్యాధులు' అంటున్నాం. ఇప్పుడు ఈ జాబితాలో డిజిటల్ ఆధారిత జీవితం అనే కొత్త వ్యాధి కూడా చేరింది. సెల్‌ఫోన్ మన శరీర అవయవాల్లో ఒకటైపోయింది. గతంలో మనం మహత్తరమైనవిగా భావించే పనుల్ని నేడు కృత్రిమ మేధ అవలీలగా సెకన్లలో చేసి పెట్టేస్తుంది. ఒక ఫొటో ఇచ్చి రవివర్మ శైలిలో పెయింటింగుగా మార్చమంటే మరుక్షణంలో మార్చేస్తుంది. మనం ఏదైనా కోరడం ఆలస్యం అది జరిగిపోతుంది. ఇన్ని అద్భుతాలను సృష్టిస్తున్న కృత్రిమ మేధ మీద అనేక అనుమానాలు కూడా ఉన్నాయి. దీని విమర్శకుల్లో సుప్రసిద్ధ భౌతిక శాస్త్రవేత్త, కాస్మాలజిస్టు స్టీఫెన్ విలియం హాకింగ్ తొలి పంక్తిలో ఉంటారు. మనుషులతోసహా సమస్త ప్రాణుల్లో జీవపరిణామం చాలా నిదానంగా సాగుతుంటుంది. మనిషి సృష్టించిన కృత్రిమ మేధ మాత్రం చాలా వేగంగా పరిణామం చెందుతుంది. పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిన ఏఐని ఒకసారి ఆన్ చేస్తే చాలు ఆ తరువాత అది తనకుతానే పునఃసృష్టి చేసుకుంటూ ముందుకు సాగిపోతుంది. మనిషి తన జీవ సంబంధ నిదానపు పరిణామం కారణంగా ఎన్నటికీ ఏఐ వేగాన్ని అందుకోలేక దాని ముందు నిస్సహాయునిగా నిలబడిపోతాడు. ఈ పరిణామం మానవజాతికి అణువిస్ఫోటనం కన్నా ప్రమాదకరం కావచ్చు అన్నాడు హాకిన్స్. ఈ ఏడాది మార్చి 30న న్యూయార్క్ పోస్ట్ అనే వార్తను ప్రముఖంగా ప్రచురించింది. దానితో కృత్రిమ మేధ మీద భయాందోళనలు మొదలయ్యాయి. అయితే, నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ దీనికి భిన్నమైన రిపోర్టు ఒకదాన్ని విడుదల చేసింది. ఆత్మహత్య చేసుకునే ధోరణుల్ని కృత్రిమ మేధ ముందుగానే పసిగట్టి నివారణ విభాగాలను హెచ్చరిస్తుంది అనేది ఆ నివేదిక సారాంశం. ఇప్పుడు కృత్రిమ మేధ రెండు వైపులా పదునున్న కత్తిగా మారింది. యంత్రాల మీద ఆధిపత్యంగల వర్గమే ముందు సంపద మీద, తరువాత ప్రభుత్వం మీద, అనంతరం మొత్తం సమాజం మీద ఆధిపత్యాన్ని సాధిస్తుందనీ, తన ప్రయోజనాలనే ప్రజా ప్రయోజనాలుగా మీడియా ద్వారా ఒప్పించి సమాజంపై కృత్రిమ ఆమోదాంశాన్ని రుద్దుతుందనీ స్థూలంగా మార్క్సియన్ భావన. ఇప్పుడు కృత్రిమ మేధ కూడ తన యజమానులకు అనుకూలంగా వినియోగ దారుల్లో ఆమోదాంశాన్ని ఉత్పత్తి చేస్తుందనడంలో సందేహం లేదు. భారత సామాజిక వ్యవస్థ క్రమంగా మత వ్యవస్థగా మారుతోందని ఎక్కువమంది ఆందోళన చెందుతు న్నారు. అలాంటి ప్రశ్నలను చాట్ జీపీటీలో అడిగితే అది యూజర్‌ను మందలిస్తుంది అలాంటి విషయాలు మాట్లాడడం తన నైతిక నియమాలకు విరుద్ధం అంటుంది. మతోన్మాద శక్తులు రాజ్యం చేస్తున్నాయని అది ఒప్పుకోదు. ముడు నెలల క్రితం ఎలోన్ మస్క్‌తో సహా అనేకమంది ప్రపంచ ఐటీ దిగ్గజాలు కృత్రిమ మేధ అభివృద్ధి ప్రాజెక్టుల్ని కొన్నాళ్లు నిలిపివేయాలంటూ ఒక బహిరంగ ప్రకటన చేశారు. టెక్నాలజీ అదుపు తప్పిందని వారంటున్నారు. ఈ 'అదుపు తప్పడం' 'ప్రమాదం' 'మానవాళికి ముప్పు' అనే మాటల్ని ఎవరి ప్రయోజనాల్నిబట్టి వాడుతుంటారు.

# రాష్ట్రంలో పండుగ వాతావరణంలా దశాబ్ది ఉత్సవాలు

## - బిఆర్ఎస్ నాయకులు జుర్కి రమేష్ పటేల్

**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో గత 20 రోజులుగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని ఇందులో అధికారులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రతి కార్యక్రమాన్ని అంగరంగ



వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలో టిఆర్ఎస్ నాయకులు జరిపి రమేష్ పటేల్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలు ఆశయాలు కనుగొనగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తున్నారని ఈరోజు రాష్ట్రంలో ముఖ్యమంత్రి దూర దృష్టితో చేపట్టిన అనేక కార్యక్రమాలు ఎంతో ప్రయోజనాన్ని చేకూరు వస్తున్నాయని ఆయన అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా అభివృద్ధి పథంలో ముందు నడిచే రాష్ట్రంగా ఉన్నది అంటే కారణం కేసీఆర్ అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన ప్రతీ కార్యక్రమం అద్భుత అవకాశాలను సొంతం చేసుకున్నదని ఎన్నో ఘనవిజయాలను సాధించిందని ప్రతి పథకం కూడా ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే పథకాలే ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. బంగారు తెలంగాణ సాధన లక్ష్యంగా ముఖ్యమంత్రి చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమం అన్ని కులాల వారికి అన్ని వర్గాల వారికి ఎంతో మేలు చేకూరుతుందని ఆయన అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రత్యేకమైనటువంటి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినటువంటి నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేవెళ్ల పార్లమెంటు సభ్యులు ఎంపీ రంజిత్ రెడ్డి నియోజకవర్గానికి అన్ని రకాలుగా నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో కూడా దూసుకుపోయే విధంగా చేశారని అన్నారు. రాష్ట్రంలో జరిగే ప్రతి కార్యక్రమం ప్రజల వద్దకు వెళ్లిందని ప్రజల సంతోషంగా ఉన్నారని ప్రజాసంక్షేమం కోసం ముఖ్యమంత్రి చేపట్టిన ప్రతి కార్యక్రమం అందరికీ చేరిందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దేశంలోని తెలంగాణ రాష్ట్రం ఒక అద్భుతమైనటువంటి రాష్ట్రంగా ప్రగతి పదంలో మరింత ముందుకు ఉండే రాష్ట్రంగా మన తెలంగాణ రాష్ట్రం నిలవబోతుందని ఆయన అన్నారు.

# మైలార్ గూడెం గ్రామ పాల సంఘం చైర్మన్‌గా మారెడ్డికొండల్ రెడ్డి

**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్):**



యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం గ్రామం పాల సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా బుధవారంనాడు ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి నియమితులయ్యారు. ఆయనను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు. తన వంతు బాధ్యతగా పాల ఉత్పత్తిని పెంచుతూ, రైతులకు అందుబాటులో ఉంటూ ఇబ్బందులు, లేకుండా వారి



తోడ్పడుకు ముందు ఉంటానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాతి యశోద గుండ్లపల్లి బాలరాజ్, ఎడపల్లి మల్లేష్, బండి ముత్యాలు, గోపాల వెంకటేష్, ఒగ్గు వెంకటేష్, పసుల శ్రీను, కాదూరి శ్రీశైలం, రమేష్ బండి కోశాధికారి మెతుకు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో చిరుధాన్యాల ప్రసాదం

## - బంగారం, వెండి నాణేల( డాలర్) విక్రయాన్ని ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

## - వెబ్ పోర్టల్ , ఆన్ లైన్ టికెట్ సేవలను ప్రారంభించిన మంత్రి



**యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్)**

యాదగిరిగుట్టలో చిరుధాన్యాల ప్రసాదం, స్వామి వారి బంగారు, వెండి నాణేల విక్రయాన్ని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారిని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన మంత్రికి దేవాదాయ



శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఆలయ ఈఓ, అర్చకులు స్వాగతం పలికారు. శ్రీవారి ప్రధాన ఆలయంలో స్వయంబు దేవుడిని దర్శించుకున్న మంత్రి ప్రత్యేక పూజలు చేశారు.వేద పండితులు మంత్రిని ఆశీర్వదించగా, ఎండోమెంట్ మెంట్ కమిషనర్ శ్రీస్వామివారి ప్రసాదాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# ఘనంగా అమరుల సంస్మరణ దినోత్సవం



**వెంకటాపురం( ప్రశ్న న్యూస్)**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నాడు తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలం లోని వెంకటాపురం,మరికాలా ఉప్పెడువీరాపురం పలు పంచాయతీల్లో అమరుల త్యాగాలకు గుర్తుగా మౌనం పాటించి వారికి ఘనంగా నివాళ్లు అర్పించి,అమరుల సంస్మరణ తీర్మానం చేయడం జరిగింది.అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన పోరులో అసువులు బాసిన అమరులకు ప్రతి సంవత్సరంలోనూ



ప్రభుత్వం స్మరిస్తూ ఘన నివాళులర్పిస్తుందని అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచేలా పాలన కొనసాగిస్తున్నారని అమరుల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని నీళ్లు, నిధులు,నియామకాల తో కూడిన ఉద్యమ ట్యాగ్ లైన్ ను పరిపూర్ణం చేస్తూ పాలన సాగుతుండడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వెంకటాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చెరుకూరి.సతీష్ కుమార్, తహసిల్దార్ ఏ.నాగరాజు, ఎంపీడీవో ఏ బాబు, మరికాల పంచాయితీ సర్పంచ్ సత్యవతి, టిఆర్ఎస్ నాయకులు బాలసాని శ్రీనివాసరావు, గ్రామస్తులు ఉప్పెడువీరాపురం పంచాయతీ తుర్స.సూరిబాబు, గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపేట చెరువు డంపింగ్ యార్డ్ గా మారింది



**వాజేడు (ప్రశ్న న్యూస్ )**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని అయ్యవారిపేట గ్రామపంచాయతీ లోని చెరువు 200 ఎకరాల ఆయకట్టు కలిగి 40 నుండి 50 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది అట్టి చెరువుపై ఆధారపడి జీవించే పశువులు. అడవి జీవులు ఆధారపడి బ్రతుకుతున్నాయి అట్టి చెరువు లో. చాపలు పట్టుకొని జీవిస్తున్న కుటుంబాలకు ఆసరాగా ఉంటున్న చెరువు. డంపింగ్ యార్డ్ గా మార్చి చెత్త డంపింగ్ చేస్తున్నారు విచ్చలవిడిగా చెత్త చెరువులోకి తరలిస్తున్నారు పెద్ద పెద్ద తాటి దుంగలు వ్యవసాయానికి వాడిన వేస్టు మల్చింగ్ పేపరు ముళ్ళకంపలు పెళ్లిళ ఫంక్షన్లలో వాడిన ప్లాస్టిక్ యదేచ్ఛగా చెరువులో డంపింగ్ చేస్తున్నారు ఇటువంటి.చెత్త చెరువు నీటిలో కలిసి పాయిజన్ అయ్యే అవకాశం ఉన్నందున చెరువు నీటితో జీవించే పశుపక్షాదులకు హాని కలిగించే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఆవేదన.సంబంధిత అధికారులు పంచాయతీ అధికారులు.ఇప్పటికైన చెరువులో వేసిన చెత్తను సత్వరమే తొలగించాలని అయ్యవారిపేట పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# పెద్దమ్మ తల్లి గుడికి మైక్ సేట్ వితరణ ఏగోలపు సదయ్య గౌడ్



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)**

పెద్దపల్లి నియోజకవర్గంలోని ,కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజా నిర్వహించి అమ్మవారి ఆశిస్సులు తీసుకుని అనంతరం పెద్దమ్మ తల్లి గుడికి మైక్ సెట్ అందజేసిన బీజేపీ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్. మైక్ సెట్ ఇచ్చినందుకు పెద్దమ్మ తల్లి గుడి కమిటీ సభ్యులు ఏగోలపు సదయ్య గౌడ్ కి శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఓదెల రవి,జడ్పీటిసి వంగల తిరుపతి రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, పోతరవేన విరేశం,దాసరి నారాయణ, గరిగంటి ఐలయ్య, దాసరి తిరుపతి, కలవెన తిరుపతి, గరిగంటి కుమార్, పాలుదాసరి ఓదెలు, కోండిల్ల బుచ్చయ్య, బీజేపీ నాయకులు గుడ్ల నరేష్, దాసరి బిట్టు,కుస వెంకటేష్,పెండ్లి అజేయ్, ముస్కు విజేయ్, శ్రీకాంత్,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాల్యవివాహంపై అవగాహన సదస్సు



**వాజేడు (ప్రశ్న న్యూస్):**

ములుగు జిల్లాలోని వాజేడు మండలం ఏడుచర్లపల్లి గ్రామంలో కాఫీడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు చిన్న ఏజ్ లో వివాహం చేయడం వలన వాళ్లు గర్భం దాచి అనేక బాధలకు గురి అవుతారు నడుము నొప్పి కడుపులో నొప్పి గర్భసంచిలో ప్రాబ్లం లేదా ఏడు నెలల్లో బిడ్డకు జన్మనివ్వడం బిడ్డ. తల్లికి బిడ్డకు పోషకాహారం లోపం అనారోగ్యంతో జన్మించడం అవిటితనం ఇలా అనేక ఇబ్బందులకు గురి అవుతారు అందువలన ఆడపిల్లలను ఏజ్ 22 సంవత్సరాలు వచ్చిన తర్వాత మ్యారేజ్ చేయడం వలన ఇబ్బందులు రాకుండా ఉంటాయి మరియు ఏడు చర్లపల్లి గ్రామంలో ప్రతి ఒక్కరూ. ప్రభుత్వ పథకాల కు అవసరమైన. రేషన్ కార్డు. ఆధార్ కార్డు. ఓటర్ ఐడి కార్డు ఈ మూడు ప్రతి ఒక్కరికి అవసరము. ఓటర్ ఐడి లేనివారు మరియు ఆధార్ లేనివారు మీ సేవ కేంద్రాలలో ఆన్లైన్ ద్వారా చేసుకోవడానికి కాపెడు స్వచ్ఛంద సేవా సంస్థ వారు వెంట ఉండి యశ్వంత్ రుసుము తీసుకోకుండా చచ్చేంతంగా చేసి ఇవ్వడానికి అందుబాటులో ఉంటామని చెప్పడం జరిగింది గ్రామస్తులకు ఎలాంటి అవసరనిమిత్తమైన కాఫీడు స్వచ్ఛంద సేవ సమస్త వారు ముందుంటారని చెప్పారు ఈ కార్యక్రమానికి. ఏడు చర్లపల్లి ఉప సర్పంచ్ అంకెన బోయిన నరసింహారావు. కాఫీడు స్వచ్ఛంద సేవా సంస్థ. వాజేడు మండల కోఆర్డినేటర్. గొంది కామేష్.క్లస్టర్ అండ్ మేటర్ చెన్నం భాస్కర్ వార్డ్ మెంబర్. చెన్నం శేషు. గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల మానవ జీవితానికేముప్పు

## -ప్లాస్టిక్ విక్రయించిన, వాడిన కఠిన చర్యలు తప్పవు
## -గూడూరు మున్సిపల్ కమిషనర్ తోట. సాయినాథ్



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)

ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణం కాలుష్యమై మానవ జీవితానికే ముప్పు వాటిల్లుతుందని ప్లాస్టిక్ భూతాన్ని తనిమితే గాని ప్రజల ప్రాణాలకు ముప్పు తప్పుతుందని గూడూరు మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ప్రతి వస్తువు కొనుగోలుకు ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తూ వాటర్ బాటిల్లను కాలువల్లో వేయడం వల్ల అవి భూమిలో కరగకపోవడం మురికి నీటిలో కలిసి డ్రైనేజ్ కాలువలు ద్వారా చెరువుల్లోకి వెళ్లడం చేపలు ప్లాస్టిక్ తినడం వల్ల ప్రజలు చేపలను తినడం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులకు గురవుతూ మరణిస్తున్నారని ప్రభుత్వం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించిందని అయినా వ్యాపారులు తమ స్వలాభం కోసం ప్లాస్టిక్ విచ్చలవిడిగా విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడుతున్నారని ప్లాస్టిక్ భూతాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలని దీంతో మానవ మనుగడకు పర్యావరణం దెబ్బతిని పల్లెలు పట్టణాలు కాలుష్యం కూరల్లో విలవిల్లాడుతున్నాయని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ని వాడకుండా కాటన్ సంచులను వాడుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. రోజురోజుకు వాతావరణంలో మార్పుల వల్ల గాలిలో కలుషితమై వ్యర్థాలతో భూమిలోకి చొచ్చుకుపోతుందని సంవత్సరాల తరబడి అవి కుల్లకపోవడం అవి అలాగే ఉండడంతో భూమి ఉష్ణోగ్రతలు, పెరిగిపోయి ప్రకృతి వైపరీత్యాలు , వినాశనాలు, భూకంపాలు ,తుఫాన్లు, పిడుగులు పడి భూతాపానికి ఎందరో ప్రజలు మూగజీవాలు ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది ప్లాస్టిక్ ను వాడడం వల్ల మానవ జీవితానికే ముప్పు వాటిల్లే విధంగా ఉందంటే ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్న ప్రజలు పెడచెవిన పెట్టి జబ్బులను కొని తెచ్చుకుంటున్నారని ప్లాస్టిక్ నియంత్రిస్తే ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని ప్రభుత్వ అధికారులు సూచనలు సలహాలు మేరకు నిబంధనలను పాటిస్తే సమాజంలో పర్యావరణం కలుషితం కాకుండా స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన నీరు స్వచ్ఛమైన ఆహారం సమపాళ్లలో లభిస్తుందని చెట్లను పెంచడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఇష్టపడి కోరుకుంటే ప్లాస్టిక్ భూతాన్ని నియంత్రించవచ్చు అని అధికారులకు సహకరించి ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేసి కఠిన నిర్ణయం తీసుకోవాలని ప్రజలను కోరారు.-ప్లాస్టిక్ ను విక్రయిస్తే చర్యలు తప్పవు..? ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను మునిసిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా ప్రకటనల ద్వారా సమావేశాల ద్వారా అవగాహన కల్పిస్తున్నప్పటికీ ప్లాస్టిక్ విక్రయిస్తున్నారని కవర్లకు బదులు కాటన్ గోతం సంచులను విక్రయించాలని ప్లాస్టిక్ కవర్లు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని కమిషనర్ తోట సాయినాథ్ హెచ్చరించారు. పట్టణాల్లో ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయడం వల్ల కాలువలు పూడిపోయి మురుగనీరు చెత్తాచెదారం పొంగి వీధుల్లో ప్రవహిస్తూ రోగాల బారిన పడుతున్న ప్రజలు అర్థం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్లాస్టిక్ ను నిషేధించాలనే ఉద్దేశంతో జీవోను కూడా జారీ చేసినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గెజిట్ చేసి, పంచాయతీరాజ్ శాఖ మున్సిపల్ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులకు ప్లాస్టిక్ ను నిషేధించేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. ఇప్పటివరకు పట్టుబడితే తక్కువ జరిమానా వేసి వదిలేస్తారనే ఆలోచనతో చాలా మంది ఉన్నారని, కానీ ఇప్పుడు జరిమానా కూడా పెరగడంతో , జైలుకు పంపడం జరుగుతుందనిఎవరైతే ప్లాస్టిక్ కవర్లను, వస్తువులను వినియోగిస్తున్నారో వారిపై జరిమానా విధిస్తామన్నారు. ఇదేవిధంగా పొల్యూషన్ కంట్రోల్ కూడా జరిమానా విధిస్తుందన్నారు. ఎవరైతే ప్లాస్టిక్ కవర్లను తయారు చేస్తున్నారో, ఎవరు రవాణా చేస్తున్నారో అటువంటి వారికి పై భారీ జరిమానాలు విధిస్తామని తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఐటమ్స్ ను నిల్వ ఉంచినా, విక్రయించినా వారిపై జరిమానాలు విధిస్తామన్నారు.మురికి నీరు పైపులు ద్వారా కలుషితమై అనేక రోగాలు వస్తున్నప్పటికీ ప్రజలు అవగాహన రాహిత్యంతో ప్రవర్తించడం సరికాదని ప్రభుత్వం ప్లాస్టిక్ నియంత్రణకు కట్టుబడి ఉందని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేలా సమన్వయంతో ముందుకు సాగాలని కమిషనర్ పేర్కొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

## - భారీ ర్యాలీ చేసి నిరసన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ తెలంగాణ ప్రజానీకాన్ని మరోసారి మోసం చేసేందుకు సిద్ధం అయిందని ఆరోపిస్తూ కొత్తగూడెం రైల్వేస్టేషన్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు బస్టాండ్ సెంటర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద కేసీఆర్ 10 తలల రావణ సూరీడు దిష్టిబొమ్మ దహనం చేశారు. తదుపరి ఆర్డిఓ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ చేసి ఇంచార్జ్ కి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ కేసీఆర్ చెప్పేది ఒకటి చేసేది ఒకటని, ఇచ్చిన ఒక్క మాట కూడా నిలబెట్టుకొని చేతకాని సీఎం దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులతో బాధ పడుతుంటే పట్టించుకోకుండా మాటలతో కాలక్షేపం చేస్తూ అమలు కానీ హామీలను ఇస్తూ ఇంకా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజ్ రీయంబర్స్ మెంట్, ఇంటికో ఉద్యోగం,నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత కుటుంబాలకు 3 ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణ మాఫీ,12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్ లు అంటూ ఇచ్చిన 10 హామీల్లో ఒక్క హామీ అయిన నెరవేర్చవా కేసీఆర్ అంటూ మండిపడ్డారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన సామాన్య



ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఇంకో 6 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తధ్యమని అప్పుడు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఐఎన్టియూసి నాయకులు జలిల్ ,త్యాగరాజన్, ఆల్బర్ట్, కాల్వ నాగభూషణం, సైమన్, పాల్వంచ మండల అద్యక్షులు కొండం వెంకన్న, పాల్వంచ మైనార్టీ పట్టణ అధ్యక్షులు చంద్ పాషా, ఎల్డీఎం అశ్వారావుపేట కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అధ్యక్షులు మతిన్, తదితరుల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

## -విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
## - గూడూరు ఆర్డిఓ. కిరణ్ కుమార్



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)

వైద్యులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబా టులో ఉండాలని వారి ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్య పరీక్షల కోసం హాస్పిటల్ కి వచ్చే రోగులకు డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని రోగులపై సిబ్బంది దురుసుగా ప్రవర్తించకూడదని రోగులను గౌరవించాలని ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని,ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,విధినిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ హెచ్చరించారు. రోగులపై నర్సులు, సిబ్బంది, దురుసుగా ప్రవర్తించడంపై పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి . పత్రికల్లో వచ్చిన కథనాలను వెంటనే గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ స్పందిస్తూ గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఇంత మంది వైద్య సిబ్బంది ఉన్నా.. కొన్ని సార్లు సరిగా విధు లకు రావడం లేదు అని రోగులకు సేవలు అందించడం లేదని. రోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని దీని వలన రోగులకు ఇబ్బంది ఏర్ప డుతోంది. ఇలా విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్య లు తప్పవు' అని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ హెచ్చ రించారు.వైద్యులను, సిబ్బందిని ప్రజలు దేవుళ్లతో సమానంగా చూస్తారని వారి నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన సూచించారు. ప్రజలకు సేవ చేసేందుకు మనం ఉన్నామని ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా వాళ్లకి అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయాలని ఆయన అన్నారు.వైద్యులపై సిబ్బందిపై ఆర్డీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటుల ఉన్నా వైద్యుడు, సిబ్బంది పేర్లు, ఫో న్ నంబర్లతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని అ న్నారు.ఆర్డీవో ఏరియా హాస్పిటల్ లో ఉన్న సిబ్బంది అందరితో కలిసి సమావేశం నిర్వహించారు. మరోసారి ఇలా జరగడానికి వీలులేదని సూపరింటెండెంట్ షరీనా కు ఆదేశించారు.ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే ఆ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామని తెలియజేశారు.ఆర్డీవో ఏ హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయని వాటిపై దృష్టి చూపాలని సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు.దీని వలన ఆస్పత్రికి వచ్చే వారికి వైద్యులపై స్ప ష్టత వస్తుందన్నారు. విధుల్లో అలసత్వం వహించిన రోగులపై దురుసుగా ప్రవర్తించిన ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ అధికారులు షరీనా సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట నిధులు స్వాహా చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

## - ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించిన టీ పిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)

నర్సాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచారం చేస్తోంది. ఇందుకు నిరసనగా దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టాలన టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజి రెడ్డి. దశాబ్ది దగా పేరుతో కేసీఆర్ దిష్టి బొమ్మ తయారు చేసి పది తలలు ఏర్పాటు చేసి తలలకు ప్రభుత్వ వైఫల్యాలను రాసి భారీ ప్రదర్శన తీసి దగ్ధం చేశారు. అనంతరం ఆర్.డి. ఓ కు వినతి పత్రాలు అందించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతు స్వరాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలను ఆదుకోక పోవడమే కాకుండా, వారి ఆశయాలను అణగదొక్కి, వారి త్యాగాల పునాదిపై అందలమెక్కి, తెలంగాణ రాష్ట్రాన్ని తమ స్వంత జాగీరుగా చేసుకొని దోచుకుంది కల్వకుంట్ల కుటుంబం..వారి దోపిడీకి అడ్డుకట్ట వేసి, అమరుల ఆశయాలను నెరవేర్చే వరకు తెలంగాణ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ కొట్లాడ్తూనే ఉంటుంది. ప్రభుత్వ వైఫల్యాలు కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య ,ఫీజ్ రీయంబర్స్ మెంట్,ఇంటికో ఉద్యోగం,నిరుద్యోగ భృతి,పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు,దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి,పోడు భూములకు పట్టాలు,రైతు రుణ మాఫీ,12 శాతం ముస్లిం రిజర్వేషన్లు,12 శాతం గిరిజన రిజర్వేషన్లు విఫలం చెందారు అన్నారు. ఇది తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు కాదు,దగపడ్డ తెలంగాణ తల్లి దరిద్రపు ఉత్సవాలు, తెలంగాణ ప్రజల నిస్సహాయపుఅర్తనాదాలు,నిస్సహాయపు తెలంగాణ నిరుద్యోగుల కన్నీటి ఉత్సవాలు,రైతన్నల రక్తపు కన్నీటిరాక్షసత్వపుబ్రహ్మోత్సవాలు,అమరవీరుల ఆత్మఘోష నాథోత్సవాలు అన్ని అన్నారు. త్యాగాలను కుదింపు చేశారు ఉద్యమ సమయంలో వాళ్ళ పేరును గట్టిగా వాడుకోని నాడు 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి లో అమరుల కుటుంబాలు వారికి ఇచ్చే సాయమేది అన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే తొలి, మలి దశ ఉద్యమం లో ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మరియు తల్లి/తండ్రిభార్యకురూ.25,000/-నెలవారీ గౌరవ పెన్షన్ ఇస్తుంది అన్ని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్ కౌడిపల్లి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ బ్రాహ్మణ పల్లి ఎంపీటీసీ ఆనంద్ రుస్తుంపెట్ ఎంపీటీసీ అశోక్ నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్ కౌడిపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస రావు శివంపేట్ మండల్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ కొల్చారం మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్ వెల్దుర్తి మండలం అధ్యక్షులు నర్సింహ రెడ్డి హత్నూర మండల అధ్యక్షులు కిష్టయ్య చిల్పిచెట్ మండల అధ్యక్షులు హత్నూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం నర్సాపూర్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సందీప్ యువజన కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గం నాయకులు మణిదీప్ సీనియర్ నాయకులు ఉదయ్ కుమార్ నర్సింగరావు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# నా స్థలం లో అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి

## - ప్రహరీ గోడను తవ్వి మరీ నిర్మాణం
## - పురపాలక పరిధి లోని చారి నగర్ లో ఘన శ్యామ్ బాయ్ పటేల్ అక్రమ నిర్మాణాలు
## - ఎయిర్ పోర్టులో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితుడు సిద్దు రెడ్డి





శంషాబాద్( ప్రశ్న న్యూస్)

నా సొంత ఆస్తిలో అక్రమంగా చొరబడి నిర్మాణాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థల యజమాని సిద్దు రెడ్డి శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమ స్తలం లోకి అక్రమంగా చోరబడి నిర్మాణం చేస్తున్నడని ప్రముఖ్ ప్రాపర్టీస్ యజమాని ఘన్ శ్యాం బయ్ పటేల్ పైన ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ బాధితుడు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే శంషాబాద్ పురపాలక పరిధి లో చారి నగర్ లో తమ భూమిలో అక్రమ నిర్మాణాల విశయం పై గురువారం బాధితుడు సిద్దు రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాస్వంత భూమిలో నేను ఏర్పాటు చేసుకున్నభూమి ప్రహరీ గోడను తొలగించి నిర్మాణం కోసం తీసిన గోతులు సహితం తీశారని తెలిపారు పోలీసులు కూడా ప్రాంతాన్ని పరిశీలించారు అని అన్నారు.తమ స్థలంలోకి అక్రమంగా చొరబడి కాంపౌండ్ వాల్ కూల్చేసి నిర్మాణం చేస్తున్నాడని ప్రముఖ్ ప్రాపర్టీ యజమాని ఘన్ శ్యాం పటేల్ పై శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులకు బాధితుడు సిద్దురెడ్డి ఫిర్యాధు చేశారు సిద్దు రెడ్డి ఫిర్యాదు మేరకు బుధవారం రోజు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.గతంలో ఘన్ శ్యాం పటేల్ అక్రమంగా సిద్దు రెడ్డి స్తలంలోకి అక్రమంగా చోరాబడి ప్రహరీ గోడ నిర్మించగా ఈ విషయాన్ని ప్రశ్నించగా అదే సమయంలో ఇరువురి మధ్యా వాగ్వాదం జరిగింది దీంతో ఇరువురు ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఒకరిపై ఒకరు పిర్యాదు చేసుకున్నామని ఆ సమయంలో ఘన్ శ్యాం పటేల్ తన పలుకుబడి ఉపయోగించి సిద్దు రెడ్డి పైన కేసు నమోదు చేయించాడని అన్నారు. ఇరువురు పిర్యాదు చేసిన సిద్దు రెడ్డీ ఒకరి పైనే కేసు నమోదు చేసిన పోలీసులు ఏక పక్షంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తంచేశారు.స్థల వివాదం అలాగే ఉండగా తిరిగి తమ స్థలంలోకి అక్రమంగా చొరబడి నిర్మాణం కోసం ప్రహరీ గోడ కూల్చేసి పిల్లర్ నిర్మాణాల కోసం గోతులు తీస్తున్నారు అని అన్నారు.ఈ విశయం తెలియగానే స్థలం వద్దకు వెళ్లి పరిశీలించి తమ స్థలంలో నిర్మాణం ఎల చేస్తారని ప్రశ్నించగా మా ఇష్టం మేము నిర్మాణం అపే ప్రసక్తే లేదంటూ సమాధానం చెప్పారని అన్నారు . వెంటనే శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులను సంప్రదించిన సిద్ది రెడ్డి తన స్థలంలోకి చొరబడుతున్న ఘన్ శ్యాం బాయ్ పటేల్ పైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు.పిర్యాదు చేసిన పోలీసులు తగు చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి నేను తప్పు చేస్తే నాపైన చర్యలు తీసుకోవాలని లేదు ఘన్ శ్యాం పటేల్ తప్పు ఉంటే అతని పైన చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేకాక పోలీసులు ప్రముఖ్ ప్రాపర్టీ యజమానికి సహాకరించడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తనకు న్యాయం జరిగేలా చూడాలని సిద్దు రెడ్డి వేడుకున్నారు.

**ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ సీఐ వివరణ**

చారి నగర్ లో జరుగుతున్న పరిస్థితులపై ఆరా తీస్తున్నామని అన్నారు. గతం లోకూడా ఈ అంశం పై ఫిర్యాదులు ఉన్నాయని ఐతే ఈ రోజు జరిగిన విశయం లో బాధితుడు అందించిన ఫిర్యాదు మేరకు పరిశీలించి చట్ట పరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని సి ఐ శ్రీనివాస్ తెలిపారు.

# చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలి

## - తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు.







శంషాబాద్ (ప్రశ్న న్యూస్)

మండల పరిధి లోని చౌదరి గూడా గ్రామం లో మల్లె చేరువు లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వీటి పై చౌదరి గూడా గ్రామస్తులు మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.శంషాబాద్ మండల పరిధి లో చౌదరి గూడా గ్రామానికి చెందిన వ్యక్తులు తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో తెరాస నాయకులు తాళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామం లో మల్లే చెరువు చుట్టూ ఆక్రమణలు జరుగుతున్నాయి అన్నారు.ఊరి చెరువు పూర్తి గా కాలుష్య కాసరం చిక్కి శితిలం అవుతుందని అదే ఆందోళన కలిగించే విశయం ఐతే ఇప్పుడు చెరువు చుట్టూ ఆక్రమణల పర్వం కొనసాగుతుందని అన్నారు.ఇప్పటి కైన అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కృష్ణ మోహన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్కొండలో మొదలైన బోనాల వేడుక..

## పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు



గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం బోనాలు గురువారం ప్రారంభమయ్యాయి. బోనాలలో పోతురాజులు, భాజా భజంత్రీలు, శివసత్తుల పూనకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాల తొలి రోజున తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఊరేగింపును ప్రారంభించారు. లంగర్ హౌస్ నుంచి రథం, తొట్టెల ఊరేగింపు ప్రారంభమై గోల్కొండ కోటలోని జగదాంబ ఆలయం వరకు కొనసాగింది. ఉత్సవ విగ్రహాలకు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధానార్చకుల ఇంట్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ పండుగల్లో ఒకటైన బోనాల పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు.

బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. 2014 నుంచి 2022 వరకు బోనాల నిర్వణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.78.15 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ నిధులను ప్రతీ సంవత్సరం 3,033 ఆలయాలకు పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. బోనాల పండుగకు ముందు తొలకరి పలకరింపు శుభసూచకంగా భావిస్తున్నామన్నారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అకాంక్షించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బోనాల వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.15కోట్లను కేటాయించిందన్నారు. దేవాయదాశాఖ పరిధిలోని ఆలయాలతో పాటు పరిధిలోని లేని ఆలయాలకు సైతం ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు.

# తెలంగాణ అమరవీరులకు జోహార్లు

సత్తుపల్లి : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన పురపాలక సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి రింగ్ సెంటర్ లోని అమరవీరుల స్థూపం వరకు కళాకారుల డప్పు దరువులతో, కళాబృందాల నృత్యాలతో, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల వేషధారణలో చిన్నారులు, తెలంగాణ ఉద్యమ పాటలతో, ఉద్యమ కారులతో ర్యాలీని నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించి మౌనం పాటించారు.

అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ దశాబ్ది వేడుకల్లో అమరవీరులను స్మరించుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తున్నా అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో అమరవీరులను స్మరించుకుంటూ, ఉద్యమ కారులను సత్కరించుకునే గొప్ప అవకాశం కల్పించిన సిఎం కెసిఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఎన్నడు మర్చిపోదన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను, పోరాటాలకు చిహ్నంగా బిఆర్‌యస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరిస్తూ, వారికి దశాబ్ది వేడుకల సందర్భంగా ఘన నివాళులర్పిస్తుందని అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ఏర్పడిన తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు రఫీ, కార్యదర్శి అంకమరాజు, తదితర మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు షేక్ అయ్యుబ్ పాషా, ఉద్యమ జె.ఏ.సి చైర్మన్ చిత్తులూరి ప్రసాద్, కన్వీనర్ కుకలకుంట రవి, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, యోబు, రామకృష్ణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మధుసూదన్ రాజు, ముత్యరత్నం, వెంకటేశ్వరరావు, అదిల్ షరీఫ్, నాగాచారి సీతారామయ్య, శరత్, రియాజుద్దీన్, ఉద్యమ ఉద్యోగ సంఘాల నాయకులు గార్ల రామకృష్ణ, సూర్యనారాయణ, కార్మిక సంఘాల నాయకులు సుధాకర్, నాగరాజు, యుగేందర్, చింత కృష్ణ, తొలిదశ ఉద్యమ కారులు బొంతు వెంకటేశ్వరరావు, కంచర్ల బాబురావు, కృష్ణారెడ్డి, కవులు కళాకారులు బొమ్మారెడ్డి శ్రీనివాస రెడ్డి, పిల్లి మల్లిఖార్జున్, జాగృతి సాగర్ తదితరులున్నారు.

# విడాకులపై కోర్టు తీర్పుతో అసంతృప్తి.. జడ్జి కారు ధ్వంసం చేసిన భర్త

విడాకుల వ్యవహారానికి సంబంధించి కోర్టు తీర్పుతో అసంతృప్తితో రగిలిపోయిన ఓ భర్త ఏకంగా జడ్జి కారును ధ్వంసం చేశాడు. ఈ ఘటన కేరళ లోని పథనంతిట్ట జిల్లా తిరువళ్లా కోర్టు వద్ద బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. 2017లో దంపతులు విడాకుల కోసం పథనంతిట్ట కోర్టుకు వెళ్లారు. అయితే ఆ కోర్టు తీర్పుపై తనకు నమ్మకం లేదని భర్త కేరళ హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో వారి కేసును కేరళ హైకోర్టు ఫ్యామిలీ కోర్టుకు బదిలీ చేసింది. ఈ క్రమంలో బుధవారం కేసు విచారణ జరిగింది. ఈ విచారణలో కోర్టులో తనకు న్యాయం దక్కడం లేదని భావించిన భర్త కోపంతో రగిలిపోయాడు. ఆ కోపాన్ని న్యాయమూర్తి కారుపై ప్రదర్శించాడు. కోర్టు ఆవరణలో నిలిపి ఉంచిన జడ్జి కారును ధ్వంసం చేశాడు. అద్దాలు పగలగొట్టి, నొక్కులు పడేలా చేశాడు. వెంటనే కలుగజేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆరేళ్లుగా ఈ కేసుపై కోర్టులో వాదోపవాదాలు జరుగుతున్నట్లు తెలిపారు.

# ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా టీఎస్ ఐపాస్‌ను తీసుకువచ్చాం : సీఎం కేసీఆర్

హైదరాబాద్: ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా టీఎస్ ఐపాస్‌ను తీసుకువచ్చామని సీఎం కేసీఆర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కొండకల్‌లో మేధా రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మేధా ఫ్యామిలీ మెంబర్స్‌కు శుభాకాంక్షలు. రైల్వే మ్యానుఫ్యాక్చర్ చేస్తారంటే ఊహించలేదు. విడివిడి భాగాలను ఎంత స్కిల్‌తో చేస్తున్నారో కశ్యప్‌రెడ్డి స్వయంగా చూపించారు. కశ్యప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మేధా కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. నిజంగా గర్వపడుతున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడమే కాదు. గతంలో ఉండే తెలంగాణలో ఒక వెలితి ఉండేది. తెలంగాణ బిడ్డలే ఈ రోజు దేశానికి, ప్రపంచానికి అవసరమైన రైళ్లు తయారుచేసే అద్భుతమైన ప్రాజెక్టును, రూ.2500కోట్ల పెట్టుబడితో ఫేజ్-1ను పూర్తి చేసి, వ్యానుఫ్యాక్చరింగ్ పూర్తి చేసి ఈ రోజు నాతో ప్రారంభింపజేసుకున్నారు. ఈ ఫ్యాక్టరీ ఇంకా ముందుకెళ్లారు. హైదరాబాద్‌లో ఫార్మా, ఫౌల్ట్రీ ఇండస్ట్రీ బాగా పెరిగింది. జీనోమ్‌వ్యాలీలో వ్యాక్సిన్లు ఉత్పత్తి చేసి దాదాపు మూడింట ఒకటో వంతు ప్రపంచానికి సరఫరా చేస్తున్నాం. ఎక్కడ అభ్యుదయ పథంలో, ప్రగతి పథంలో గుభాళించాలన్న.. బ్రహ్మాండంగా రావాలన్న దానికి సంబంధించి ఎకో బిల్డ్ కావాలి. ఈ ఎకోలో భాగంగానే కఠినమైన నిర్ణయం తీసుకొని ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా టీఎస్ ఐపాస్‌ను తీసుకువచ్చాం. టీ ఐపాస్ తీసుకువచ్చినప్పుడు నేను శ్రమపడ్డ. తెలంగాణ ఏర్పడ్డ కొత్తలో బిజినెస్ మీటింగ్‌లో పాల్గొన్న సందర్భంలో చాలా గర్వంగా చెప్పేవాడిని. ప్రపంచంలో భారతదేశంతో పాటు చాలా చోట్ల సింగిల్‌విండోలున్నాయి. రియల్ సింగిల్ విండో విధానంతో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం.

ఫార్స్, బోగస్ ఎంఓయూలు కాకుండా రియల్ స్పిరిట్‌లో చేస్తున్నాం. ఎంత కఠిన చట్టం తీసుకువచ్చామంటే.. 15రోజుల్లో అనుమతి ఇచ్చి క్లారిటీ ఇవ్వకపోతే ప్రాజెక్ట్ సాంక్షన్డ్ అని చెప్పినం. ఏ ఆఫీసర్ టేబుల్‌పై ఫైల్ ఆగినా రోజుకు రూ.1000 జరిమానా విధించేలా నిబంధనలు రూపొందించాం. ఇలాంటి చర్యలతో పారిశ్రామిక ప్రగతి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పెరుగుతున్నది. ఇవాళ నిజంగా ఆనందంగా ఉంది. వరంగల్ ముద్దుబిడ్డలు కశ్యప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి భారీ ప్రాజెక్టును తీసుకువచ్చి వందల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఇంత గొప్ప ప్రాజెక్టు చేపట్టడమే కాదు.. పూర్తి రైలును తయారు చేసేందుకు ముంబయి నుంచి మోనో రైలు తయారీకి ఆర్డర్ రావడం గొప్ప విషయం. భవిష్యత్‌లో పూర్తిస్థాయిలో రైలు తయారై పోయేలా ప్రణాళికలు రచిస్తున్నామని



చెబుతున్నారు. దేశంతో పాటు విదేశాలకు సైతం ఎగుమతి స్థాయికి ఎదుగుతున్నామని చెప్పడం అభినందనీయం. 24 గంటలు ఏ సమస్య వచ్చినా పరిష్కారించేందుకు సిద్ధంగా ఉన్నాం. పరిశ్రమ అభివృద్ధికి సంపూర్ణ సహకారం, సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది' అన్నారు.

# మణిపూర్ మండుతుంటే విదేశీ టూర్‌లో మోదీ బిజీ : దిగ్విజయ్ సింగ్

న్యూఢిల్లీ : అల్లర్లతో అట్టుడుకుతూ మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో యోగాసనాలు వేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ మండిపడ్డారు. పాక్‌కు చెందిన లష్కరే ఉగ్రవాది, 2008 ముంబై దాడుల నిందితుడు సాజిద్ మిర్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించే ప్రతిపాదనను చైనా మోకాలడ్డుతుంటే ప్రధాని మోదీ విదేశీ పర్యటనలో బిజీగా గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. రోమ్ తగలబడుతుంటే నీరో ఫిడేల్ వాయించిన ఘటనను ఇది గుర్తుకు తెప్పిస్తోందని ట్విట్టర్ వేదికగా దిగ్విజయ్ సింగ్ మోదీపై విమర్శలు గుప్పించారు. మణిపూర్ అల్లర్లలో ఇప్పటివరకూ 100 మందికి పైగా మరణించారని, ఇప్పటికీ రాష్ట్రంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండగా ప్రధాని మోదీ దాల్చారని, మణిపూర్ భగ్గుమంటుంటే అమెరికా పర్యటనకు వెళ్లారని కాంగ్రెస్ ఆక్షేపించింది. గత తొమ్మిదేండ్లుగా ప్రధాని పనితీరు పేలవంగా ఉందని, అందుకే మోదీ తనను మార్కెటింగ్ చేసుకుంటున్నారని ఎద్దేవా



చేశారు. అద్వానీ చెప్పినట్టు మోదీ గొప్ప ఈవెంట్ మేనేజర్ అని దిగ్విజయ్ వ్యాఖ్యానించారు. గత తొమ్మిదేండ్లలో తనను తాను గొప్పగా ప్రమోట్ చేసుకోవడం మినహా అన్ని రంగాల్లో ఆయన విఫలమయ్యారని అన్నారు. మణిపూర్ మండుతుంటే ప్రపంచ దర్శనానికి బయలుదేరిన ప్రధాని గురించి ఏం చెబుతామని మరో ట్వీట్‌లో దిగ్విజయ్ సింగ్ ప్రశ్నించారు.

# విపక్షాల సమావేశానికి ముందు బిహార్‌లో ఈడీ, ఐటీ దాడులు..!

ఈ నెల 23న పాట్నాలో ప్రతిపక్ష పార్టీల సమావేశం జరుగాల్సి ఉన్నది. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రతిపక్షాలు బిహార్ సీఎం నితీశ్ నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ భేటీకి ఒక రోజు ముందు బిహార్ బెసగురాయ్‌లో ఈడీ, ఐటీ దాడులు నిర్వహిస్తున్నాయి. నితీశ్ దగ్గరి మంత్రి విజయ్‌కుమార్ చౌదరికి సన్నిహితుడైన పారిశ్రామికవేత్త అజయ్ కుమార్ సింగ్ అలియాస్ కరోన్ సింగ్ ఇంటిపై దాడులు జరిగాయి. నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వనాథ్ నగర్ ప్రాంతంలో దాడులు జరుగడంతో ఈ ప్రాంతంలో కలకలం సృష్టించింది. ఉదయం 6 గంటల సమయంలో ఈడీ, ఆదాయపు పన్నుశాఖ అధికారులు వచ్చారని స్థానికులు పేర్కొన్నారు. ఈ విషయంపై అధికారులు సంప్రదించేందుకు ప్రయత్నించగా.. వివరాలు చెప్పేందుకు నిరాకరించారు. మంత్రి విజయ్ చౌదరి బావమరిది నివాసంపై ఈడీ, ఐటీ అధికారులు దాడి చేశారని,




జేడీయూ జాతీయ అధ్యక్షుడు లాలన్ సింగ్‌కు ఆయన సన్నిహితుడని స్థానికులు పేర్కొన్నారు. ఈడీ, ఆదాయపన్ను శాఖల బృందం ఏడు వాహనాల్లో వచ్చారని, దాంతో మరో రహస్య స్థావరంపై సైతం దాడులు చేసినట్లు సమాచారం. రాడ్ల గోడౌన్‌లోనూ దాడులు జరుగుతున్నాయి.

## ఆదిపురుష్‌ను నిషేధించండి:

# అమిత్ షాకు బఘేల్ విజ్ఞప్తి

రాయపూర్: చవకబారు సంభాషణలు, రామాయణ మహాకావ్యంలోని కొన్ని పాత్రల వక్రీకరణ వంటి ఆరోపణలతో విమర్శల పాలైన ఆదిపురుష్ చిచిత్రాన్ని నిషేధించాలని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ గురువారం కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు.

అమిత్ షా గురువారం మధ్యాహ్నం రాయపూర్ చేరుకున్నారు. ఇక్కడి నుంచి ఆయన దుర్గ్ నగరంలో జరిగే బహిరంగ సభలో పాల్గొనడానికి వెళతారు. అమిత్ షా రాకను పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి బఘేల్ ట్విట్టర్ వేదికగా ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. శ్రీరాముడి మాతృభూమికి వస్తున్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షాకు శ్రీరామ భక్తులు, రాష్ట్ర ప్రజలందరూ స్వాగతం పలుకుతున్నారని బఘేల్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో రామాయణ మహాకావ్యాన్ని, దేవుళ్లను కించపరుస్తున్న ఆదిపురుష్ చిత్రాన్ని నిషేధిస్తున్నట్లు అమిత్ షా ప్రకటించాలని ఆయన కోరారు. ఆదిపురుష్ చిత్రంలో శ్రీరాముడిని, ఆంజనేయస్వామిని కించపరిచే విధంగా చిత్రీకరించారని, రాష్ట్రంలో ఈ చిత్రాన్ని నిషేధించే విషయాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తుందని ఇదివరకే బఘేల్




ప్రకటించారు. ఈ చిత్రంలో సంభాషణలు అభ్యంతరకరంగా, అమర్యాదకరంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. హిందూ మత పరిరక్షకులమని చెప్పుకునే కొన్ని రాజకీయ పార్టీలు దీనిపై మౌనం వహించడాన్ని పరోక్షంగా బిజెపిని ప్రస్తావిస్తూ ఆయన తప్పుపట్టారు. గత శుక్రవారం విడుదలైన ఆదిపురుష్ చిత్రం హిందువుల నుంచి తీవ్ర విమర్శలనెదుర్కొంటోంది.

# ఇమ్రాన్ ఖాన్ పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ

పాకిస్థాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్-ఈ-ఇన్సాఫ్ (పీటీఐ) చీఫ్ ఇమ్రాన్ ఖాన్ పై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ అయ్యాయి. అవినీతి కేసులో ఇమ్రాన్ ఖాన్ ను ఇటీవలే పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇమ్రాన్ అరెస్ట్ తో పాక్ వ్యాప్తంగా అల్లర్లు చెలరేగాయి. మే 9న జరిగిన అల్లర్లకు సంబంధించి పోలీసులు ఇమ్రాన్ సహా పీటీఐ నేతలపై రెండు కేసులు నమోదు చేశారు.

అధికార పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ పార్టీ కార్యాలయం, ఓ కంటైనర్ పై దాడి చేసి, తగలబెట్టారన్న ఆరోపణలపై లాహెూర్ పోలీసులు మే 10వ తేదీన ఇమ్రాన్ సహా పీటీఐ నాయకులపై రెండు ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన లాహెూర్ యాంటీ టెర్రరిజం కోర్టు న్యాయమూర్తి అబెర్ గుల్ ఖాన్ ఇమ్రాన్ తో పాటు మరో ఆరుగురు పార్టీ నేతలపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ చేశారు. 'రెండు దహన దాడుల కేసుల్లో పీటీఐ చీఫ్ ఇమ్రాన్ తో పాటు ఆయన పార్టీకి చెందిన మరో ఆరుగురు నేతలను అరెస్ట్ చేసేందుకు లాహెూర్ యాంటీ టెర్రరిజం కోర్టు (ఏటీసీ) న్యాయమూర్తి అబెర్ గుల్ ఖాన్



మంగళవారం నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేశారు' అని కోర్టు అధికారి ఒకరు తెలిపారు. ఇమ్రాన్ తోపాటు నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ అయిన వారిలో.. పీటీఐ నేతలు హసన్ నియాజీ, అహ్మద్ అజార్, మురాద్ సయూద్, జంషెడ్ ఇక్బాల్ చీమా, ముసరత్ చీమా, మియాన్ అస్లాం ఇక్బాల్ ఉన్నారు. వారిని వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టాలని న్యాయమూర్తి ఆదేశించారు.

# అంచనాలను మించిన పరోక్ష పన్నులు



న్యూఢిల్లీ: పరోక్ష పన్నుల ఆదాయం సైతం ప్రత్యక్ష పన్నుల మాదిరే అంచనా లను మించి వసూలైంది. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ తదితర పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్రం విధిస్తున్న ఎక్సైజ్ సుంకం 'కరోనా కాలంలోనూ' భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. దీంతో 2020-21 ఆర్థిక సంవత్సరంలో 9.89 లక్షల కోట్ల ఆదాయం పరోక్ష పన్నుల రూపంలో వస్తుందని కేంద్ర ప్రభుత్వం తొలుత అంచనాలు వేసుకోగా.. వాస్తవానికి అంతకుమించి రూ.10.71 లక్షల కోట్లు సమకూరింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంగళవారం గణాంకాలను విడుదల చేసింది. పరోక్ష పన్నుల్లో జీఎస్టీ, కస్టమ్స్, ఎక్సైజ్ డ్యూటీలు కలసి ఉంటాయి. 2019-20లో పరోక్ష పన్నుల ఆదాయం రూ.9.54 లక్షల కోట్లుగా ఉంది. 2020-21 సంవత్సరానికి తొలుత అధిక లక్ష్యాన్ని నిర్దేశించుకున్న సర్కా రు.. కరోనాతో వ్యాపారాలు కుదేల వడంతో లక్ష్యాన్ని రూ.9.89 లక్షల కోట్లకు సవరించింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పలు ఆర్థిక ఉద్దీపనలకుతోడు.. పెట్రోలియం ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాల పెంపుతో పరోక్ష పన్నుల ఆదాయం అంచనాలను మించి వసూలైంది. సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ ట్యాక్స్ రూపంలో వచ్చే ఆదాయం 59 శాతం పెరిగి రూ.3.91 లక్షల కోట్లుగా ఉండడం గమనార్హం.

**పన్నుల ఆదాయం వివరంగా..**

వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రూపంలో 2020-21లో రూ.5.48 లక్షల కోట్లు వచ్చింది. 2019-20లో వచ్చిన రూ.5.99 లక్షల కోట్లతో పోలిస్తే 8 శాతం తగ్గింది.

కస్టమ్స్ రూపంలో రూ.1.32 లక్షల కోట్లు సమకూరింది. 2019-20లో వచ్చిన రూ.1.09 లక్షల కోట్లతో పోలిస్తే 21 శాతం పెరిగింది.

సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ ట్యాక్స్ ఆదాయం రూ.3.91 లక్షల కోట్లుగా ఉంది. 2019-20లో ఆదాయం రూ.2.45 లక్షల కోట్లతో పోలిస్తే 59 శాతం వృద్ధి నమోదైంది.

ప్రత్యక్ష పన్నుల ఆదాయం (వ్యక్తిగత ఆదాయపన్ను, కార్పొరేట్ పన్ను) 2020-21 సవరిం చిన అంచనాలపై 5% వృద్ధితో రూ.9.45 లక్షల కోట్లుగా నమోదవడం తెలిసిందే.

**ప్రభుత్వ చర్యలతో పురోగతి**

"2020-21లో మొదటి ఆరు నెలల్లో కరోనా వల్ల జీఎస్టీ వసూళ్లపై గణనీయమైన ప్రభావం పడింది. ద్వితీయ ఆరు నెలల్లో జీఎస్టీ వసూళ్లు మంచి వృద్ధిని చూపాయి. ప్రతీ నెలలోనూ జీఎస్టీ ఆదాయం రూ.లక్ష కోట్లుపైనే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల జీఎస్టీ పన్ను చెల్లింపులు మెరుగుపడ్డాయి" అని కేంద్ర ఆర్థిక శాఖా పేర్కొంది. కరోనా రెండో విడత ప్రభావంపై మీడియా నుంచి ఎదురైన ప్రశ్నకు పరోక్ష పన్నుల కేంద్ర మండలి (సీబీఐసీ) ఛైర్మన్ అజిత్ కుమార్ స్పందిస్తూ.. ఆదాయం ఏప్రిల్‌లోనూ బలంగా నమోదవుతుందని అంచనా వేస్తున్నట్టు చెప్పారు.

# ఆఫీస్ లీజ్.. పుంజుకున్న హైద్రాబాద్, కోల్‌కతా!



న్యూఢిల్లీ: కరోనా వల్ల దేశంలోని ప్రధాన నగరాల్లో ఆఫీసు లీజు డిమాండ్ తగ్గుముఖం పట్టినా, హైదరాబాద్, కోల్‌కతాల్లో మాత్రం డిమాండ్ ఊపందుకున్నది. గతేడాది మార్చి నెలాఖరు నాటికి 0.9 మిలియన్ల చదరపు అడుగుల లీజుకు డిమాండ్ వస్తే, ఈ ఏడాది అది 1.1 మిలియన్ చదరపు అడుగులకు దూసుకెళ్లింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోనూ ఇదే ధోరణి నెలకొంది. కమర్షియల్ రియల్ ఎస్టేట్ వాతావరణం క్రమంగా ఊపందుకుంటున్నట్లు కనిపించినా.. కరోనా రెండో వేవ్ పరిస్థితులను తలకిందులు చేసింది. 2020 మార్చి నెలాఖరుతో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే 2021 చివరి త్రైమాసికంలో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల పరిధిలో ఆఫీసు స్పేస్ లీజింగ్‌కు డిమాండ్ తగ్గుముఖం పట్టింది. గత జనవరి-మార్చి మధ్య దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో నికరంగా ఆఫీసు స్పేస్ లీజు డిమాండ్ 36 శాతం తగ్గిందని ప్రాపర్టీ కన్సల్టెంట్ జేఎల్ఎల్ వ్యాఖ్యానించింది. ఏ కార్పొరేట్ సంస్థ కూడా అద్దెలు భరించడానికి సిద్ధంగా లేవు. 2020 మార్చి త్రైమాసికంలో 8.6 మిలియన్ల చదరపు అడుగుల ఆఫీసు స్పేస్ లీజుకు డిమాండ్ రాగా, గత జనవరి-మార్చి మధ్య అది 5.53 మిలియన్ల చదరపు అడుగులకు పడిపోయింది. దేశ ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబైలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. 2.1 మిలియన్ల చదరపు అడుగుల నుంచి 0.2 మిలియన్ల చదరపు అడుగులకు పరిమితమైంది. మరో కార్పొరేట్ ఇండియా హబ్‌గా నిలిచిన బెంగళూరులో గతేడాది 2.7 మిలియన్ల చదరపు అడుగుల విస్తీర్ణం ఆఫీస్ స్పేస్ లీజు కోసం డిమాండ్ రాగా, అది ఈ ఏడాది 2.2 మిలియన్ల చదరపు అడుగులకు కుదించుకుపోయింది. చెన్నైలో 0.9 మిలియన్ల చదరపు అడుగుల నుంచి 0.4 మిలియన్ల చదరపు అడుగులకు, ఢిల్లీ-ఎన్సీఆర్‌లో 1.5 మిలియన్ల నుంచి 1.1 మిలియన్ల చదరపు అడుగులకు తగ్గింది. ప్రాపర్టీ కన్సల్టెంట్ అనరాక్ అంచనా మాత్రం ఆఫీసు స్పేస్ లీజు కోసం డిమాండ్ తగ్గిపోవడం తాత్కాలికమేనని చెబుతున్నది. ఇప్పటి వరకు వర్క్ ఫ్రం హెూం కొనసాగుతుండటంతో సంస్థలు కొత్తగా కార్యాలయాల నిర్వహణకు ఆఫీసు స్పేస్ లీజు తీసుకునేందుకు వెనుకాడుతున్నాయి. కానీ పరిస్థితులు మారిపోతాయని అనరాక్ రీసెర్చ్ డైరెక్టర్ అండ్ హెడ్ ప్రశాంత్ ఠాకూర్ అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశంలోని అగ్రశ్రేణి ఐటీ దిగ్గజాలు టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, విప్రో సుమారు 42 వేల మందిని నియమించుకోనున్నాయి. మల్టీ నేషనల్ మేజర్లు కాగ్నిజెంట్, కాప్ జెమినీ తదితర సంస్థలు 2020లో సుమారు 40వేలమంది ఉద్యోగులను నియమించుకున్నాయి. 2021 లో భారీగా నియామక ప్రణాళికలు ఉన్నాయి. దాదాపు 30 వేలమందిని నియమించుకునే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. పలు ఐటీ సంస్థలు ఓవరాల్ బిజినెస్‌ను వేగవంతం చేయడానికి భారీగా నియామకాలకు ఆసక్తిగా ఉన్నాయి. 2022, 2023ల్లో ఆఫీస్ స్పేస్ కోసం డిమాండ్ పెరుగుతుం దని ప్రశాంత్ ఠాకూర్ చెప్పారు. అయితే, ఫేస్‌బుక్, మైక్రోసా ఫ్ట్,ఉబెర్ మాత్రం మే తర్వాత భారీ స్థాయిలో వలసలు మొదల వుతాయని అంచనా వేస్తున్నాయి.

# ఆ రైతుకు సారీ..

## రెస్పెక్ట్ ఇంపార్టెంట్: ఆనంద్ మహీంద్ర




చిన్న తప్పు కారణంగా ఓ కంపెనీ దిద్దుబాటుకు పూనికవహించింది. అంత పెద్ద సంస్థ సీఈఓ రంగం లోకి దిగి రైతుకు నచ్చజెప్పారు. ఓ దేశం గౌరవం ఓ రైతు గౌరవం అన్నవి ఓ కంపెనీ నడవడిపైనే ఆధారపడి ఉంటుందని నిరూపించి మహేంద్ర సంస్థ తన తప్పును దిద్దుకు నేందుకు ఎక్కడా వెనుకంజవేయలేదు. పది రూపాయలు నీ జేబులో ఉన్నాయా నీవు పది లక్షల ట్రక్కు కొనగలవా అని మహేంద్ర షోరూంనకు చెందిన వ్యక్తి తనను అవమానించడం ఓ రైతు తట్టుకోలేపోయాడు. అంతే!తానేంటో గంటలో నిరూపించాడు. పోలీసు దాకా విషయం తీసుకుని వెళ్లాడు. సిబ్బంది తాము చేసిన తప్పిదానికి క్షమాపణలు చెప్పి లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చింది. అయినా సరే కంపెనీ పెద్దగా ఆనంద్ మహేంద్ర సీన్ లోకి వచ్చారు. దిద్దుబాటు చర్యలకు పూనుకున్నారు. గొప్ప మనసు చాటారు. దేశం గర్వించదగ్గ దేశీయ కంపెనీ మహేంద్ర అండ్ మహేంద్ర. ఎందరిలోనో స్ఫూర్తిని నింపడం, దేశానికి పనికి వచ్చే,గౌరవం పెంచే వ్యక్తులను పిలిచి మరీ గౌరవించడం అన్నవి ఆ సంస్థకు చాలా అలవాటులో ఉన్న పనులు. ఇటీవల ఓ తప్పిదం కారణంగా ఆ సంస్థ పరువు పోగొట్టుకుంది. దీంతో సిబ్బందితో పాటు సంస్థ అధినేత కూడా రంగంలోకి దిగారు. గౌరవం నమ్మకం అన్నవి ప్రధాన గుణాలుగా ఓ వ్యాపారం మాత్రమే కాదు ఓ వ్యక్తి ఎదుగుదల కూడా కీలకం అని చెప్పకనే చెప్పారు ఆనంద్ మహేంద్ర. ఎవరి విషయంలో అయినా గౌరవం అన్నదే ముఖ్యం. ఎంత పెద్ద తప్పు అయినా క్షమాపణలు అడిగి తిరిగిపోగొట్టుకున్న గౌరవాన్నీ, నమ్మకాన్నీ పొంద గలగడం ముఖ్యం. ఆనంద్ మహేంద్ర కూడా అదే చేశారు.తనకు చెందిన మహేంద్ర సంస్థలలో ఓ రైతుకు అవమానం జరిగిన విషయం ట్రోల్ కావడంతో దిద్దుబాటు చర్యలలో ఆనంద్ మహేంద్ర ఉన్నారు.

# రతన్ టాటాకు చేరిన పైలెట్ల పంచాయితీ!

మానవ వనరుల విభాగం ఏకపక్షనిర్ణయాలతో తమకు అన్యాయం జరుగుతోందని, వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఎయిరిండియా పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బంది 1500 సంతకాలతో కూడిన పిటిషన్‌ను ఎయిరిండియా మాతృసంస్థ, టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటాకు పంపారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బందికి చెల్లించే జీతాలు, కాంట్రాక్ట్‌లను ఎయిండియా సవరించింది. ఈ నిర్ణయాన్ని పైలెట్ల యూనియన్లు ఇండియన్ కమర్షియల్ పైలెట్ అసోషియేషన్, ఇండియన్ పైలెట్స్ గిల్డ్‌లు వ్యతిరేకించాయి. తమని సంప్రదించకుండా హెచ్‌ఆర్ విభాగం కాంట్రాక్ట్ సవరణ, జీతభత్యాలపై నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ఎట్టి పరిస్థితుల్లో ఈ కొత్త చెల్లింపు ల్ని అంగీకరించబోమని స్పష్టం చేశాయి. రతన్ టాటాకు పంపిన పిటిషన్‌లో ఎయిరిండియా హెచ్‌ఆర్ విభాగం తీరుపై పైలెట్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంస్థలో తమకు విలువ లేదని, శ్రమకు తగ్గ గౌరవం లేదని వాపోయారు. ఆ కారణంతోనే విధులు నిర్వహించే సమయంలో శక్తి, సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని పిటిషన్‌లో వెల్లడిం చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విమానయాన సంస్థగా తీర్చిదిద్దుతున్న ఎయిరిండియా విజయంలో తాము భాగస్వాముల మేనని, ప్రయాణికులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ అందించేలా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విమానయాన రంగం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్ని తాము అర్థం చేసుకున్నామని చెప్పారు. సమస్యల్ని పరిష్కరించుకుంటూ సంస్థతో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.

# మిలాన్ మెరుపులు..

## రెండు భారీ నౌకల విన్యాసాలకు సన్నాహాలు



విశాఖ: విశ్వనగరంగా పేరుగాంచిన విశాఖ మరోసారి రెండు అంతర్జాతీయ నావికా విన్యాసాలకు వేదిక కాబోతుంది. ఇప్పటికే 2016లో అంతర్జాతీయ ప్రెసిడెంట్ ఫ్లీట్‌రివ్యూకి ఆతిధ్యమిచ్చిన విశాఖ మరోసారి ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూతో పాటు మిలాన్ విన్యాసాలకు ఆతిధ్యమిస్తుంది. ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ, 25 నుంచి మార్చి 4 వరకు మిలాన్- 2022 అంతర్జాతీయ నావికా విన్యాసాలతో విశాఖ అంతర్జాతీయ పటంలో మరోసారి మెరుపులు మెరిపించనుంది. ఈ నేపథ్యంలో భారత నౌకాదళం ఆధ్వర్యంలో జరిగే విన్యాసాల కోసం విశాఖ తీరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్లీట్ రివ్యూ ఎందుకంటే..: 1971లో పాకిస్తాన్‌లోని కరాచీ పోర్టుపై దాడిచేసి విజయప తాక ఎగురవేసిన చరిత్ర తూర్పు నావికాదళాని ది. అప్పటి నుంచి భారతీయ నౌకాదళంలో ఈఎన్‌సీకి ప్రత్యేక గుర్తింపు లభించింది. అందుకే ప్రధాన విన్యాసాలకు కేంద్రంగా.. అంతర్జాతీయ ఫ్లీనిట్ రివ్యూలకు వేదికగా విశాఖ నిలుస్తోంది. 2006లో మొదటిసారిగా ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ నిర్వహించి సత్తాచాటిన విశాఖ నగరం.. 2016లో అంతర్జాతీయ ఫ్లీనిట్ రివ్యూతో ప్రపంచమంతా నగరం వైపు చూసేలా కీర్తి గడించింది. ఇప్పుడు రెండో పీఎఫ్‌ఆర్‌తో మొట్ట మొదటిసారిగా మినీ ఐఎఫ్‌ఆర్‌గా పిలిచే మిలాన్-2022కి ముస్తాబవుతోంది. 27న ఇంటర్నేషనల్ సిటీ- పరేడ్..: మరోవైపు.. 25న అన్ని దేశాలకు చెందిన ప్రతినిధులు విశాఖ చేరుకుంటారు. 26న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధికారికంగా మిలాన్ విన్యాసాల్ని ప్రారంభిస్తారు. 27, 28 తేదీల్లో అంతర్జాతీయ మారీ-టైమ్ సెమి నార్ జరుగుతుంది. ఈ సదస్సులో కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. ఎస్ జయశంకర్ హాజరవుతారు. 27 సా.4.45కు విశాఖ బీచ్‌రోడ్డులో జరిగే ఆప రేషనల్ డిమాన్‌స్ట్రేషన్, ఇంట ర్నేషనల్ సిటీ పరేడ్‌కు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ సందర్భంగా యుద్ధనౌక ఐఎన్ఎస్ విశాఖని సీఎం వైఎస్ జగన్ జాతికి అంకితం చేస్తారు. తిలకించేందుకు ఏర్పాట్లు..: 25 వీడియో సిస్టమ్‌లు, బీచ్‌రోడ్‌లో 3 కిమీ మేర 40 ఎల్ఈడీ స్క్రీన్‌లు, బీచ్ రోడ్డులో జరిగే కార్యక్రమాలు: గరగల డ్యాన్స్, కూచిపూడి నృత్యాలు తదితర సంప్రదాయ నృత్యాలు, స్టాల్స్: ఏటికొప్పాక బొమ్మలు, పొందూరు ఖద్దరుతో పాటు- 13 జిల్లాల్లోని ప్రసిద్ధమైన వస్త్రాల స్టాల్స్,విదేశీ అతిథులకు తెలుగు రుచులు: ఆంధ్ర పిండి వంటలు, రాయలసీమ రుచులు, కృష్ణా గుంటూరు వంటకాలు. మాడుగుల హల్వా , నాటుకోడి కూర, గుత్తివంకాయ, రాయలసీమ రాగిసంకటి, నెల్లూరు చేపల పులుసు, రొయ్యల వేపుడు, కాకినాడ కాజాలు, బొంగు బిర్యానీ మొదలైనవి. విదేశీయులకు ఇచ్చే బహుమతులు: ఏటికొప్పాక బొమ్మలు, రాజమండ్రి రత్నం పెన్నులు, ఇతర కళాఖండాలు.

# అంబానీ గ్రీన్ టార్గెట్.. భారీ పెట్టుబడితో ప్రణాళికలు



డిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ సరికొత్త వ్యాపారంపై దృష్టిసారిస్తున్నారు. ఇప్పటి వరకు శిలాజ ఇంధనాలు విక్రయిస్తూ.. భారీ లాభాలు ఆర్జించిన అంబానీ.. గ్రీన్ ఎనర్జీపై కూడా దృష్టిసారించారు. ఈనేపథ్యంలో మరోభారీ ప్రాజెక్టుతో ముందు కు వెళ్లనున్నట్టు తెలుస్తున్నది. అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ కూడా గ్రీన్ ఎనర్జీ దిశగా భారీగా పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయిం చారు. ఇప్పటివరకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ద్వారా పెట్రోల్, డీజెల్, గ్యాసోలిన్ అమ్మకాలు జరిగాయి. 2035 నాటికి.. వీటన్నింటిని తప్పించి.. గ్రీన్ ఎనర్జీని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. ఈ భారీ ప్రాజెక్టు సౌదీ అరేబియాలో ప్రతిపాదించబడిన అంతర్జాతీయ ప్లాంట్‌లతో పోటీపడ నుంది. శిలాజ ఇంధన అమ్మకాల్లో ఎలా అయితే నెంబర్ వన్ స్థానంలో ఉందో.. గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా అదే ఊపు కొనసాగిం చాలని రిల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ భావిస్తున్నారు. దానికి తగినట్టు వ్యూహాత్మక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. దేశంలోనే గ్రీన్ ఎనర్జీ రంగంలో అతిపెద్ద తయారీదారుగా నిలవాలని నిశ్చయించుకు న్నారు. మిగిలిన పోటీదారులకు భిన్నంగా ఉండాలని భావిస్తున్నారు. వాతావరణ పరంగా కీలకం..: సరసమైన ధరలకు గ్రీన్ ఎనర్జీని అందిస్తూ.. వాతావరణ పరంగా కీలక మార్పులు తీసుకురావాలనే కృత నిశ్చయంతో ఉన్నారు. పెట్రోలియం కోక్‌ను సింథసిస్ గ్యాస్‌గా మార్చి.. దాని నుంచి బ్లూ నైట్రోజన్‌ను తయారు చేయాలనే ఆలోచనలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఉంది. దీని కోసం 4 బిలియన్ డాలర్లతో నిర్మించిన ఫ్యాక్టరీని వినియోగిస్తున్నది. ఒక కిలో బ్లూ నైట్రోజన్‌ను రూ.90 నుంచి రూ.115 ఖర్చుతో తయారు చేయనున్నట్టు తెలుస్తోంది. అయితే శిలాజ ఇంధనాలను ఉపయోగించి.. బ్లూ హైడ్రోజన్ తయారు చేస్తున్నారు. దీన్ని ఉత్పత్తి చేసే సమయంలో విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్‌ను రిలయన్స్ సంగ్రహిస్తుందని సమాచారం. గ్రీన్ హైడ్రోజన్ ధరలు సరసమైన ఖర్చుతో నీటి ఎలక్ట్రోలైసిస్ ద్వారా రానున్న కాలంలో అందుబాటు ధరలోకి వస్తుందని రిలయన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నది.

కిలోకు రూ.75 చొప్పున!: ముఖేష్ అంబానీ.. గ్రీన్ ఎనర్జీ తయారీ విషయంలో పక్కా లెక్కలు, ప్రణాళికలు, లక్ష్యాలతో ముందుకు వెళ్తున్నారు. గ్రీన్ హైడ్రోజన్‌ను సుమారు కిలోకు రూ.75 చొప్పున ఉత్పత్తి చేయనున్నట్టు సమాచారం. ఈ దశాబ్దం నాటికి నేటి ఖర్చుల నుంచి 60శాతం వరకు తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పునరుత్పాదక ఇంధనాల తయారీకి సుమారు 75 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి పెట్టే ప్రణాళికలను అంబానీ ప్రకటించారు.

# మధ్య తరగతి ప్రజలకు తీపి కబురే.. వంట నూనె.. ధరలు తగ్గుతాయ్..!

డిల్లీ: ముడి పామాయిల్ ధరలు తగ్గనున్నాయి. ఆ దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. దిగుమతిపై 5శాతం సుంకం తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. గత కొన్ని రోజులుగా వంట నూనెల ధరలు తగ్గుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు సుంకం తగ్గింపు కొంత ఊరట ఇచ్చే అంశంగా మారింది.

తాజాగా దిగుమతి చేసుకున్న ముడి పామాయిల్‌పై వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి సెస్‌ను కేంద్ర ప్రభుత్వం మరింత తగ్గించింది. గత అక్టోబర్‌లో ఎడిబుల్ ఆయిల్‌లపై ప్రకటించిన కస్టమ్స్ డ్యూటీ, సెస్ రిలీఫ్‌ను సెప్టెంబర్, 2022 చివరి వరకు పొడగించింది. ఈ నిర్ణయంతో.. దేశ వ్యాప్తంగా వంట నూనె ధరలు నియంత్రించడంతో పాటు దేశీయ ప్రాసెసింగ్ కంపెనీలకు మద్దతు ఇస్తోందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

కంది పప్పుపై నో దిగుమతి సెస్..: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ ట్యాక్సెస్ కస్టమ్స్ (సీబీఐసీ) నుంచి అధికారిక ఉత్తర్వు ప్రకారం.. గత అక్టోబర్‌లో ప్రకటించిన ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ రిలీఫ్ 2022 మార్చి చివరి నాటికి ముగుస్తుంది. అయితే దాన్ని పొడగించింది. ఇప్పుడు ఇది సెప్టెంబర్ వరకు అందుబాటులో ఉంటుంది. దిగుమతి చేసుకున్న ముడి పామాయిల్‌పై వ్యవసాయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి సెస్‌ను 20 శాతం నుంచి 7.5 శాతానికి తగ్గించారు. ఆదివారం నుంచి 5 శాతానికి తగ్గించారు. కందిపప్పు దిగుమతిపై సెస్ ఉండదు. డిసెంబర్‌లో నివేదించిన నూనెల విషయంలో సంవత్సరానికి 24 శాతం పైగా ద్రవ్యోల్బణం నేపథ్యంలో.. ఎడిబుల్ ఆయిల్స్‌పై సుంకం రాయితీని పొడగిం చడం, పామాయిల్ దిగుమతులపై వ్యవసాయ సెస్‌ను తగ్గించడం జరిగింది. గత డిసెంబర్‌లో మొత్తం వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 5.59 శాతం ఉంది. నవంబర్‌లో 4.91 శాతంతో పోలిస్తే.. ఎక్కువగా ఉంది.

రిటైల్ వినియోగదారులకు ఊరట..: క్రూడ్ పామాయిల్, క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ సన్ ఫ్లవర్ సీడ్ ఆయిల్‌పై గతేడాది ప్రకటించిన ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ రిలీఫ్ 2.5 శాతం నుంచి సున్నాకు చేసిన తగ్గింపు, ఇప్పుడు సెప్టెంబర్ వరకు కొనసాగుతుంది. ప్రభుత్వం డిసెంబర్‌లో శుద్ధి చేసిన పామాయిల్, దాని భిన్నాలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని 17.5 శాతం నుంచి 12.5 శాతానికి తగ్గించింది. ఇది కూడా సెప్టెంబర్ చివరి వరకు కొనసాగుతుంది. ముడి సోయా బీన్ నూనె, ముడి పొద్దు తిరుగుడు నూనె రెండింటిపై వ్యవసాయ సెస్‌పై ఊరట 20 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గింపు ఇచ్చింది. ఇది సెప్టెంబర్ చివరి వరకు అమల్లో ఉంటుంది. ఈ చర్య దేశీయ రిటైల్ ధరలను తగ్గించి వినియోగదారులకు ఉపశమనాన్ని కలిగిస్తుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎడిబుల్ ఆయిల్ ధరలు అధికంగా ఉంటే దేశీయ వంట నూనెల ధరలపై గణనీ యమైన ప్రభావం చూపుతాయి.

# ఎన్నికల్లో గెలిపిస్తే సంగారెడ్డి నుంచి హయత్‌నగర్ మెట్రో వస్తుంది : సీఎం కేసీఆర్



హైదరాబాద్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే సంగారెడ్డి టూ హయత్‌నగర్ మెట్రోకు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. 'తెలంగాణ రాష్ట్రం కాకముందు ఈ జిల్లాల్లో మంత్రిగా పని చేస్తూ పటాన్‌చెరుకు వచ్చాను. ఇక్కడే సంగారెడ్డి అతిథిగృహంలో ఉంటూ పటాన్‌చెరులో గల్లీగల్లీ పాదయాత్ర చేశాను. సమస్యలన్నీ ఇంచుమించు సమస్యలన్నీ తెలును. మహిపాల్‌రెడ్డి నాయకత్వంలో పటాన్‌చెరు ముందుకుదూసుకెళ్తున్నది. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ ఇక్కడి వరకు మెట్రోరైలు రావాలని కోరారు.

అందరికీ ఒకటే మాట చెబుతున్నా. రాష్ట్రం ఏర్పడే క్రమంలో అనేకమైనటువంటి అపవాదులు, అనేకమైన అపోహలు, అనుమానాలు కలిగించారు. తెలంగాణ చిమ్మని చీకటవుతుంది.. కరెంటు రానే రాదన్నారు. పటాన్‌చెరులో అప్పుడు పరిశ్రమల వారు కరెంటు కావాలని సమ్మెలు చేసేవారు. ఇవాళ మూడుషిఫ్టుల్లో పరిశ్రమలు నడుస్తున్నయ్. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో పరిశ్రమలకు 24గంటల కరెంటు ఇస్తున్నాం. ఎన్ని కష్టాలు, నష్టాలకోర్చి పరిశ్రమలు, డొమెస్టిక్, గృహాలకు, కమర్షియల్, వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ. ఇంటింటికీ నల్లాపెట్టి నీళ్లిచ్చే రాష్ట్రం తెలంగాణ. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నెంబర్ వన్ తెలంగాణ. ఎందుకు కొరగాకుండాపోతారని ఎవరైతే శాపాలు పెట్టారో వారిని మించిపో.. 3.17లక్షలతో పర్‌క్యాపిటా ఇన్‌కంలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ స్థాయికి చేరుకున్నాం' అన్నారు.

**వ్యక్తిగతంగా వాగ్ధానం చేస్తున్నా..**

'ఈ ప్రగతి అంతా మీ అందరి ప్రేమ, మద్దతు, కార్మికుల కృషి, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల కృషితో ఇదంతా సాధించాం. మెట్రోరైల్ సంగారెడ్డికి రావాలంటున్నారు. తప్పనిసరిగా రావాలి. ఇటీవల విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గానికి వెళితే.. మహేశ్వరానికి మెట్రో రావాలని కోరారు. అక్కడే ఆ సభలోనే నేను చెప్పాను. హైదరాబాద్ సిటీలో అత్యధికంగా ట్రాఫిక్ ఉండే కారిడర్ పటాన్‌చెరు నుంచి దిల్‌సుఖ్‌నగర్. పటాన్‌చెరువు నుంచి హయత్‌నగర్ వరకు మెట్రోరావాల్సి ఉంది. మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే మెట్రో తప్పకుండా వస్తుంది. మళ్లీ వచ్చే ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశంలో పటాన్‌చెరు నుంచి హయత్‌నగర్ మెట్రోరైలుకు మంజూరు ఇప్పిస్తానని వ్యక్తిగతంగా వాగ్ధానం చేస్తున్నాను. మహిపాల్‌రెడ్డి పారిశ్రామిక ప్రాంతానికి ప్రత్యేకంగా పాలిటెక్నిక్ కావాలని అడిగారు. ఇవాళనే మంజూరు చేస్తూ జీవో జారీ చేస్తాం. ఈ ప్రాంతంలో విపరీతమైనటువంటి కాలనీలు వస్తున్నయ్. ఇప్పుడే కొల్లూరులో 17వేలపైచీలుకు డబుల్ రూం ఇండ్లకు ప్రారంభోత్సవం చేశాం. పటాన్‌చెరువుకు 2వేల ఇండ్లు కేటాయిస్తున్నాం' అన్నారు.

**ఐటీ కంపెనీలు వచ్చే ఏర్పాట్లు..**

'పటాన్‌చెరువులు పరిశ్రమలు బాగా నడుస్తున్నయ్. ఒక కండ్ల అద్దాలు తయారు చేసే.. మెడికల్ డివైజెస్ పార్క్ వస్తే.. ఆ ఒక్క పార్కులో 15వేల మంది పని చేస్తున్నారని చెప్పడం సంతోషమనిపిస్తుంది. పటాన్‌చెరు ఇంకా అభివృద్ధి చెప్పాలి. ఇక్కడ ఐటీ ఇండస్ట్రీని మంత్రి కేటీఆర్‌ను పంపిస్తాను. త్వరలో ఐటీ కంపెనీలు వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం. భూపాల్‌రెడ్డి పదేపదే కోరుతున్నారు. రామసముద్రం చెరువు సుందరీకరించి గొప్పగా చేయాలని కోరుతున్నారు. ఇరిగేషన్ శాఖ నుంచి నిధులు మంజూరు చేయాలని హరీశ్‌రావుకు సూచిస్తున్నా. సిద్దిపేట కోమటిచెరువు తరహాలో అభివృద్ధి చేస్తాం. కాలనీలు వచ్చిన వెంటనే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రాదు. అదనంగా సహాయం కావాలని ఎమ్మెల్యే కోరుతున్నారు. మూడు మున్సిపాలిటీలకు రూ.30కోట్ల నిధులు, మూడు డివిజన్లకు రూ.30కోట్లు కేటాయిస్తున్నాం. 55 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకంగా అభివృద్ధి కోసం సీఎం ఫండ్ నుంచి రూ.15లక్షలు మంజూరు చేస్తున్నాం. ఎప్పటి నుంచే ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నారు. త్వరలోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తాం. మాజీ సీఎస్ రాజీవ్‌శర్మకు నేను ధన్యవాదాలు చెప్పాలి. పదవీ విరమణ చేశాక నా కోరిక మేరకు పొల్యూషన్ బోర్డ్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఈ ప్రాంతంలో పొల్యూషన్ రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడ సూపర్ స్పెషల్ హాస్పిటల్ వచ్చేలా రాజీవ్ శర్మ చొరవ చూపారు. మనం కడుతున్న డబుల్ బెడ్రూం ఇండ్లు భారత్‌లో ఎక్కడా ఉండవ్. మంచినీళ్ల సరఫరా ఎక్కడా కనిపించదు. అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు తీసుకొని రాష్ట్రంలో నీళ్ల కరువు లేకుండా మటుమాయం చేసుకున్నాం. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసుకోవాల్సి ఉంది' అని కేసీఆర్ పేర్కొన్నారు.

## అందాల పోటీల్లో .. తెలంగాణ బిడ్డకు అరుదైన గౌరవం




హైదరాబాద్ : మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన మిస్ అండ్ మిస్టర్ గ్రాండ్ సీ వరల్డ్ 2023 పోటీల్లో తెలంగాణ బిడ్డకు అరుదైన గౌరవం దక్కింది. ఈ అందాల పోటీల్లో హైదరాబాద్‌కు చెందిన మహతి కౌమారి మిస్ అండ్ మిస్టర్ గ్రాండ్ సి వరల్డ్ లో 2వ స్థానం దక్కించుకుంది. ఈ మేరకు జూన్ 4 నుండి 10 వరకు జరిగిన అందాల పోటీల్లో ఆమె భారతదేశం తరపున పోటీల్లో పాల్గొంది. మలేషియా దక్షిణాఫ్రికా సహా 15 దేశాల నుండి సుమారు 45 మంది మహిళలు ఈ అందాల పోటీల్లో పోటీ రాగా మహతి కౌమారి 2వ రన్నరప్‌గా గెలుపొందారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహతి కౌమారి మాట్లాడుతూ తెలంగాణ బిడ్డగా తనకు ఈ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. 2వ రన్నరప్‌గా నిలిచి మన రాష్ట్రానికి కాకుండా దేశానికి పేరు తెచ్చినట్లయిందన్నారు. అందాల పోటీల విషయంలో భవిష్యత్తులో తెలంగాణకు మరింత మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఓ తెలుగు కుటుంబానికి చెందిన తాను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో విద్యను అభ్యసించనని, ఉద్యోగ పరంగా పదేళ్ల పాటు బహుళజాతి సంస్థల్లో పనిచేసిన తర్వాత ఫ్యాషన్ డిజైనింగ్ పట్ల ఆసక్తి పెంచుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ డైరెక్టర్ వాలెంటినా మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## వేణు గోపాల్ రెడ్డి నివాళులు అర్పించిన సిబ్బంది






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):**

పాండిచ్చేరి మార్గంలో మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షన్ అండ్ మీడియా ఆఫీసర్ వేణు గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వేణు గోపాల్ రెడ్డి అక్కడికక్కడే మృతుచెందగ అతని చిన్న కొడుకు పరిస్థితి విషమంగా ఉంది అతని భార్య, పెద్ద కొడుకు జిప్మర్ పాండుచ్చేరిలో వైద్యుల చికిత్సలో ఉన్నారు. వేణు గోపాల్ రెడ్డి గ్యాపకార్థన అంతైపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయములో డా పుట్ల శ్రీనివాస్ తన ప్రొగ్రమ్మె అధికారులు, మినిస్టీరియల్ ,ఎం.ఎచ్.ఎం, డెమో, సుబోర్డినేట్ సిబ్బంది తో కలసి సంతాప సభ ఏర్పాటు చేసి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి ఘటించారు.

డా పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వేణు గోపాల్ రెడ్డి, ఆకస్మిక మరణం తనని కలచివేసిందని ఆఫీసులో ఒక్కడైనా తానులేని లోటు ఎప్పటికి తీర్చలేనిది, అయినా ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని భావోద్వేగంతో తెలిపి తదుపరి ప్రొగ్రమ్మెఅధికారులు మినిస్టీరియల్ ,ఎం.ఎచ్.ఎం, డెమో, సుబోర్డినేట్ సిబ్బంది పుష్పాలతో నివాళి ఘటించి మౌనం పాటించారు.

## పాలనలో విఫలమైన కేసీఆర్: నోముల ప్రకాష్

- దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మోసం చేసిన కేసీఆర్
- దశాబ్ది ఉత్సవాలు కాదు, దగా ఉత్సవాలు
- ప్రజల సొమ్ము పూర్తిగా దుర్వినియోగం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ





**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్):**

తెలంగాణ వ్యాప్తంగా "దశాబ్ది దగా" పేరుతో కాంగ్రెస్ పార్టీ ధర్నాలు చేపడుతుంది . దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇందులో భాగంగా 10 అంశాలతో కూడిన 10 దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు సికింద్రాబాద్ నియోజక వర్గం సీతాఫల్మండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల ప్రకాష్ రావు ఆదేశాల మేరకు సీతాఫల్మండి చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మని దాహనం చేశారు. పైపై మెరుగులు వద్దు మెరుగైన పాలనే ముద్దు కెసిఆర్ డౌన్ డౌన్ అనే నినాదాలతో ప్రాంతం అంతా మారుమోగింది. కెసిఆర్ దిష్టిబొమ్మ దహనంతో పలువురు కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసి చిలకలగూడ పోలీస్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ చిలకలగూడ పోలీస్ స్టేషన్ కి వచ్చి పార్టీ శ్రేణులను పరామర్శించి శాంతియుతంగా చేస్తున్న ధర్నాలో అరెస్టు చేయడం అ ప్రజాస్వామ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎంఆర్ శ్రీనివాసరావు, జగ్గు ,సురేష్ లాల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిషోర్ యాదవ్, అరుణ్ కుమార్ అభిషేక్ ,వేణు గౌడ్ యాది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎకరం అమ్మితే.. ఆంధ్రాలో వందెకరాలు కొనొచ్చు : సీఎం కేసీఆర్

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నట్లుగా తెలంగాణలో ఎకరం భూమి అమ్మితే.. ఆంధ్రాకు వెళ్లి వందెకరాలు కొనుగోలు చేయవచ్చని సీఎం కేసీఆర్ అన్నారు. సంగారెడ్డిలో సూపర్ స్పెషాలిటీ ఆసుప్రతికి శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. 'ఒక్కటే మాట మనవి చేస్తున్నా. మోసపోతే.. గోసపడుతాం. ఏ ఉద్దేశంతో తెలంగాణను తెచ్చుకున్నమో.. దాన్ని బ్రహ్మాండంగా ఒకగాడిలో పెట్టుకొని ఆర్థికపరంగా ముందుకెళ్తన్నాం. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నాం. కేసీఆర్ కిట్ ఎలా ఉంటుందో చూశారు. హరీశ్‌రావు ఆరోగ్యమంత్రిగా వచ్చాక వైద్యరంగం కొత్త పరుగులు పెడుతున్నది. కేసీఆర్ కిట్ కాదు.. మహిళలు గర్భిణులగా ఉన్నప్పుడే పుట్టబోయే బిడ్డ, తల్లి ఇద్దరు ఆరోగ్యంగా ఉండాలని న్యూట్రిషన్ కిట్‌ను తీసుకువచ్చారు.

వైద్య ఆరోగ్య రంగంలో పరిస్థితి ఎలా ఉండేదో తెలుసు. హైదరాబాద్‌కు వెళ్లే గాంధీ, ఉస్మానియా, నిలోఫర్ తప్ప మరొకటి లేకుంటే. అద్భుతమైన ఐదు కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రులు తీసుకువస్తున్నాం. ప్రభుత్వరంగంలోనే 17వేల బెడ్స్ ఉంటే.. ప్రస్తుతం 50వేల బెడ్స్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. అదేవిధంగా పత్రి బెడ్‌కు ఆక్సిజన్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. దగ్గరలోని ఇస్నాపూర్‌లోనే 500 టన్నుల ఆక్సిజన్ తయారుచేసే యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నాం. ఎవరినో అడుగకుండా మన ఆక్సిజన్ మనమే తీసుకునే విధంగా పెట్టుకున్నాం. కొనసాగుతున్న ఈ రాష్ట్ర ప్రగతి ఇదే విధంగా మళ్లీ ముందు కొనసాగాలంటే.. నిన్నా మొన్న 20 రోజుల నుంచి కార్యక్రమాలు చేశారో.. అలాగే రాబోయే రోజుల్లో ప్రభుత్వాన్ని దీవించినట్లయితే బ్రహ్మాండమైన అభివృద్ధిని చేసుకుందాం. కావాల్సిన పనులన్నీ చాలా గొప్పగా చేసుకొని ముందుకెళ్దాం. ఈ రాష్ట్రం ఇంత త్వరలో ఇంత బాగైతుందని ఎవరూ ఊహించలేదు. తెలంగాణ ఏర్పడకూడదని అని మాట్లాడినటువంటి పెద్దలే.. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే గతంలో ఆంధ్రాలో ఎకరం అమ్మితే తెలంగాణలో ఐదారెకరాలు కొనుక్కుందుము.. ఇప్పుడు తెలంగాణలో ఒకరం అమ్మి ఆంధ్రాలో 50 ఎకరాలు కొనుకుంటున్నరని చంద్రబాబు నాయుడే చెప్పారు. అంటే విషయం తారుమారైంది.

## విద్యార్థులతో యోగా డే నిర్వహించిన ఉపాధ్యాయులు



**వెంకటాపురం( ప్రశ్న న్యూస్)**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం. తెలంగాణ దశాబ్ది ఉత్సవాళ్ళోభాగంగా బర్లగూడెం పంచాయతీ లోని చిరుతపల్లి బాలికల ఆశ్రమపాఠశాలలో బుధవారం ప్రపంచ యోగాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు సప్కా నాగరాజు విద్యార్థుల చేత యోగాసనాలు వేపించారు. పంచాయితీ సర్పంచ్ కోర్స నర్సింహామూర్తి, ప్రత్యేక అధికారి పుష్పావతి, పంచాయతీ కార్యదర్శి మౌనిక యోగా ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు ప్రతి రోజు యోగాను అనుసరించుట వల్ల మానసికంగా,శరీరకంగా దృడంగా ఉండవచ్చని అన్నారు. యోగా కారణంగా మానసిక ప్రశాంతత,విద్యపైన ఏకాగ్రత పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి చేరకముందే కాంగ్రెస్‌లో పుట్టిన ముసలం

- కలహాల కుంపటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ
- ఢిల్లీలో రేణుక చౌదరి లాబియింగ్ - ఫలితం నెగ్గేనా
- పొంగులేటికి ఇచ్చిన హామీలు కాంగ్రెస్ నిలుపుకునేనా
- భట్టికి చెక్ పెట్టే వ్యూహంలో రేణుకకు మద్దత్తు పలికిన రేవంత్
- కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత మేడిపండు నీతిగా మారిందా



**అమరావతి (ప్రశ్న న్యూస్):**

రాష్ట్ర కాంగ్రెస్‌లో నేతల మధ్య విభేదాలకు కొదవలేదు. ఆ పార్టీలో నేతల మధ్య ఐక్యత అన్నది మేడిపండు నీతిగా మారింది. అయితే మారుచున్న రాజకీయ పరిణామాలలో తాజాగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మంచి ఊపు మీద కొచ్చింది. దానికి తోడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జూపల్లి కృష్ణారావు వంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఓకే చెప్పడంతో ఇప్పుడు ఆ పార్టీ క్యాడర్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అయితే పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరకముందే కాంగ్రెస్ పార్టీలో కొత్త పంచాయతికి తెర లేచింది. తనతో పాటు తన అనుచరులందరికీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టికెట్లు ఇవ్వాలని పొంగులేటి కండీషన్ పెట్టారని అందుకు అంగీకరించిన హస్తం పొంగులేటికి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు లైన్ క్లియర్ అయినట్లు వార్తలు వినిపిస్తున్నను దీనిపై కాంగ్రెస్ నేతలు బాహాటంగా స్పందించడం లేదు. అయితే పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీలో చేరడానికి ముందే ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీమంత్రి, ఖమ్మం మాజీ ఎంపీ రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన అనుచరులతో కలిసి ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో రేణుక చౌదరి భేటీ అవ్వడం గమనార్హం. అయితే తన అనుచరులకు ఖమ్మం జిల్లాలో కచ్చితంగా మూడు సీట్లు ఇవ్వాల్సిందే అని కాంగ్రెస్ హైకమాండ్ దగ్గర రేణుక చౌదరి పట్టుబడుతున్నట్టు తెలుస్తోంది.

పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని గతంలోనే స్వాగతించిన రేణుక చౌదరి, టికెట్ల విషయంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ సొంత నిర్ణయం తీసుకుంటుందని ధ్వజమెత్తారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చేందుకు అంగీకరించిందని సమాచారం వచ్చిన వెంటనే ఈ అంశంపై పార్టీ అధిష్టానంతో చర్చించేందుకు ఆమె ఢిల్లీ చేరుకున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. మరోవైపు ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో ఆధిపత్యం కోసం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, రేణుక చౌదరి మధ్య చాలాకాలంగా రాజకీయపోరు సాగుతోంది. ఎవరికి వారు అవకాశం దొరికినప్పుడల్లా జిల్లా పార్టీపై పట్టు పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు అయితే భట్టి విక్రమార్కకు చెక్ పెట్టేందుకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సైతం రేణుక చౌదరికి అండగా ఉన్నారని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరిగింది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి భట్టి విక్రమార్కను కలిసి ఆయన మద్దతు కోరారు. అయితే రేణుక చౌదరిని మాత్రం పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలవకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే రేణుక చౌదరి ఢిల్లీ వెళ్లి తన అనుచరులకు టికెట్లు ఇవ్వాలని పట్టుపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588